తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 06 మార్చి 2025 | పేజీలు-18

## టన్నెల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు
## మళ్లీ మొరాయించిన కన్వేరా బెల్ట్



ఎస్ ఎల్ బి సి టన్నెల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు, మళ్లీ కన్వేరా బెల్టు మొరయించడం ద్వారా పనుల్లో జాప్యం జరుగుతుంది, ఇదిలా ఉండగా బుధవారం SLBC టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ లో సహాయక చర్యలను సమీక్షించేందుకు

# వరంగల్ కాంగ్రెస్‌లో కుమ్ములాటలు

**వరంగల్**

రాజకీయాల్లో ప్రత్యర్థి పార్టీల మధ్య సవాళ్లు, వార్నింగులు సహజమే.. అయితే అక్కడ పరిస్థితి డిఫరెంట్‌గా కనిపిస్తోంది. తలతిక్క వేషాలు వేస్తే ఊరుకునేది లేదు. నా అనుచరులను డిస్టర్బ్ చేస్తే సహించేది లేదు.. ఇది ఓ ఎమ్మెల్యే తన సొంత పార్టీ నేతకు బహిరంగంగా ఇచ్చిన వార్నింగ్. ఈ వార్నింగ్ తో ఆ నియోజకవర్గ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. దీంతో పార్టీలో ఏం జరుగుతోందో అంటూ చర్చలు మొదలయ్యాయి. ఇంతకీ ఈ మాస్ వార్నింగ్ ఇచ్చిందెవరు..? ఆయనకు ఎందుకని అంత కోపం వచ్చింది?ఓరుగల్లు రాజకీయాలలో ప్రత్యర్థి పార్టీల నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు, వివాదాలు సహజం. కానీ ఓ ఎమ్మెల్యే మాత్రం తన సొంత పార్టీ నాయకునికి బహిరంగంగా వార్నింగ్ ఇచ్చి పొలిటికల్ సర్కిల్స్ లో హీట్ పెంచారు. పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే సహించేది లేదని బహిరంగంగానే వార్నింగ్ ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఉంది. కీలక సంస్థల ప్రధాన కార్యాలయాలు , వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన అడ్మినిస్ట్రేటివ్ భవనాలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోనే ఉన్నాయి.అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ పశ్చిమ స్థానం నుండి పోటీ చేసేందుకు ఆశావహులు భారీ స్థాయిలో పోటీపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 15 మంది నాయకులు టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. హనుమకొండ డీసీసీ ప్రెసిడెంట్ నాయిని రాజేందర్ రెడ్డి, జంగా రాఘవరెడ్డిల మధ్య టికెట్ పోరు రసవత్తరంగా సాగింది. వరంగల్ పశ్చిమలో తనకు టికెట్ ఇవ్వకుంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని బహిరంగంగానే జంగా రాఘవరెడ్డి తన అసంతృప్తి వెళ్ళగక్కారు.అయితే చివరకు అధిష్టానం జంగా రాఘవరెడ్డిని కాదని నాయిని రాజేందర్ రెడ్డికి టికెట్ ఇచ్చింది. డీసీసీ పదవి విషయంలోనూ గతంనుండే జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి ల మధ్య వర్గ పోరు నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలలో నాయిని రాజేందర్ రెడ్డి ఘన విజయం సాధించడంతో జంగా రాఘవరెడ్డి సైలెంట్ అయ్యారు. పార్టీకి డామేజ్ జరగద్దని భావించిన అధిష్టానం జంగా రాఘవ రెడ్డికి పామ్ ఆయిల్ కార్పొరేషన్ చైర్మన్ నామినేటెడ్ పదవి కట్టబెట్టింది.ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న జంగా రాఘవరెడ్డి అనుచరులు గత కొద్ది రోజుల నుండి సోషల్ మీడియా వేదికగా పార్టీకి నష్టం కలిగేలా ప్రచారం సాగిస్తున్నారట. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారట. గత పది ఏళ్ల కాలంలో పార్టీ అధికారంలో లేకున్నా అందరినీ కంటికి రెప్పలా కాపాడుకున్నాడని తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి పార్టీకి సేవ చేశారని మెసేజ్‌లు ఫార్వర్డ్ చేస్తున్నారట.

- మిగతా 2లో

**రాజకీయాల్లో ప్రత్యర్థి పార్టీల మధ్య సవాళ్లు, వార్నింగులు సహజమే..**
**ఇది ఓ ఎమ్మెల్యే తన సొంత పార్టీ నేతకు బహిరంగంగా ఇచ్చిన వార్నింగ్**
**ఈ వార్నింగ్ తో ఆ నియోజకవర్గ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి**
**దీంతో పార్టీలో ఏం జరుగుతోందో అంటూ చర్చలు మొదలయ్యాయి.**



## శ్రీపాల్ రెడ్డి గెలుపు- పీఆర్టీయూకి మలుపు!!



నారాయణ పేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి నేడు PRTU TS కృష్ణ మండల శాఖ ఆధ్వర్యం లో జరిగిన విజయోత్స వాలకీ ముఖ్య అతిథిగా నారాయణ పేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు దండు శేఖర్,

## ప్రతిపక్షం కమలమేనా...

**హైదరాబాద్**

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏం జరిగింది? రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాలు ఏ విధంగా ఉండబోతున్నాయి? బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ మద్దతు ఇచ్చినట్టేనా? ఈ ఎన్నికల్లో బోర్లా పడిందెవరు? బీఆర్ఎస్ కోట క్రమంగా బద్దలువుతున్నట్లేనా? అవుననే సంకేతాలు ఆ పార్టీ నేతల నుంచి - మిగతా 2లో



## వరంగల్ కాంగ్రెస్ లో కుమ్ములాటలు

-మొదటిపేజీ తరువాయి

స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కారణంగా జంగాకు టికెట్ ఇవ్వలేదని మరోసారి అవకాశం ఇస్తామని హైకమాండ్ బుజ్జగించిందని..అందుకే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలంటూ కాంగ్రెస్ సేవల గ్రూపులో ప్రచారం చేస్తున్నారట.ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ కోసం ప్రచారం చేయడమే కాకుండా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ కేడర్ను రెండు వర్గాలుగా చీల్చే ప్రయత్నాలు చేస్తున్నారని నాయని అనుచరు? చెప్పుకుంటున్నారు. జంగాకి ఎమ్మెల్సీ పదవి వస్తే మళ్లీ కాంగ్రెస్ క్యాడర్ రెండుగా చీలిపోతుంది అని ఇద్దరి మధ్య ఆధిపత్య పోరులో పార్టీ మనుగడకే మోసం వస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు.గత ఎన్నికలకు ముందు సైతం జంగా రాఘవరెడ్డి టిఆర్ఎస్ నేతలకు అమ్ముడుపోయారని కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి ప్రయత్నించారని నాయని రాజేందర్ రెడ్డి వర్గం ఆరోపిస్తోంది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో సైతం సొంత పార్టీ అభ్యర్థి అయిన నాయిని రాజేందర్ రెడ్డి ఓటమి కోసం టిఆర్ఎస్ అభ్యర్థితో చేతులు కలిపాడని ఆరోపిస్తున్నారు. అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీ పదవి కట్టబెడితే పార్టీని సర్వనాశనం చేస్తాడని జంగా రాఘవరెడ్డి పై తీవ్ర స్థాయిలో ఫైర్ అవుతున్నారు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి.కాజీపేట పరిధిలోని కొంతమంది నాయకులు జంగా రాఘవరెడ్డి అనుకూలంగా ప్రచారం చేస్తుండడంతో విషయం తెలుసుకున్న నాయని తీవ్రంగా ఫైర్ అయ్యారు. టిఆర్ఎస్ తో చేతులు కలిపి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారని కాంగ్రెస్ కేడర్ను అయోమయానికి గురి చేస్తున్నారని జంగా రాఘవరెడ్డిని తీవ్రస్థాయిలో టార్గెట్ చేశారు. అంతేకాకుండా తనకు ప్రజల్లో మంచి పేరు వస్తుందని బీఆర్ఎస్ నేతలతో కుమ్మక్కై తన వెనుక గోతులు తీస్తున్నారని దుయ్యబట్టారు. ల్యాండ్ కబ్జాలు, సెటిల్మెంట్లు లేకుండా ఇన్నాళ్లు ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో తిరిగి దందాలు మొదలు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారని.. ఇలా చేస్తే సహించేది లేదని జంగా రాఘవరెడ్డి అనుచరులకు బహిరంగంగానే వార్నింగ్ ఇచ్చారు.మొత్తమ్మీద ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి మధ్యలోని వర్గపోరు, ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బహిరంగంగా జంగా రాఘవరెడ్డి, అతని అనుచరులకు వార్నింగ్ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీలో ఏం జరగబోతుందోననే ఉత్కంఠ మొదలైంది. స్థానిక సంస్థలు సమీపిస్తున్న వేళ ఇద్దరి మధ్య వర్గ పోరు ఎక్కడికి దారితీస్తుందోననే చర్చ నడుస్తోంది.

# ప్రతిపక్షం కమలమేనా...



-మొదటిపేజీ తరువాయి

బలంగా వినిపిస్తున్నాయి.తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు దాదాపుగా వెలువడ్డాయి. కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీల్లో బీజేపీ మద్దతుదారు మల్క కొమరయ్య గెలిచారు. దీంతో ఆ పార్టీ నేతలు ఫుల్‌ఖుషీగా ఉన్నారు. బీజేపీ గెలుపు తర్వాత మీడియా ముందుకొచ్చేశారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రధాని నరేంద్రమోదీ పట్ల నమ్మకంతో ఈ తీర్పు వచ్చిందన్నారు సంజయ్. ఈ గెలుపు టీచర్లకు, మోదీకే అంకితమన్నారు. ఇది మామూలు విజయం కాదన్నారు. దేశ వ్యాప్తంగా మేధావి వర్గమంతా మోదీ పట్ల నమ్మకంతో ఉన్నారు. బడ్జెట్‌లో ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు వల్లే ఈ తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు.ఆనాడు కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డిని గెలిపించారన్నారు కేంద్రమంత్రి సంజయ్. 317 జీవోపై బీజేపీ కార్యకర్తలు చేసిన పోరాటాలు, లాఠీ ఛార్జ్ గుర్తుంచుకున్న ఉపాధ్యాయులు కొమరయ్యను గెలిపించారని తెలిపారు. హేళన చేసిన వారందరీ చెంప చెళ్లుమన్పించేలా తీర్పు ఇచ్చారన్నారు.బండి సంజయ్ చెప్పిన పాయింట్‌లో కీలకమైనది ఉద్యోగులకు పన్ను మినహాయింపు. ఎన్నికల్లో దీని ప్రభావం బాగానే కనిపించింది. ఇది ఎవరు నమ్మినా నమ్మకపోయినా ముమ్మాటికీ నిజం. ఎందుకంటే ఉపాధ్యాయులంతా ఆ పన్ను పరిధిలో వారే కావడం బీజేపీకి కలిసొచ్చింది. మొన్నటికి మొన్న ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు పన్ను సడలింపు కలిసి వచ్చిందని కొందరు ఆ పార్టీ నేతలు బలంగా చెప్పారు కూడా. ఇక్కడా అలాంటి ఫలితమే పునరావృతమైందిఇక్కడ బీజేపీ గెలిచిందని చెప్పడం కంటే.. బీఆర్ఎస్ కోటకు బీటలు పడుతున్నాయని అంటున్నారు. సింపుల్‌గా చెప్పాలంటే నార్త్ తెలంగాణలో బీజేపీ తన జోరును కొనసాగించింది. అసెంబ్లీ, లోక్‌సభ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో జోరు కొనసాగించింది. ఒకప్పుడు అక్కడ బీఆర్ఎస్ చాలా బలంగా ఉండేది. ఇప్పుడు చతకిలపడిపోయింది. ఇలాంటి ఫలితాలు వస్తాయని ముందుగానే కారు పార్టీ భావించి, ఎన్నికల నుంచి తప్పుకుంది.ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ కీలక నేతలు సమావేశాలు నిర్వహించారు. తమ ఓటు బ్యాంకు ఈసారి బీజేపీకి వేయాలని సంకేతాలు ఇచ్చారనే వాదనలు సైతం లేకపోలేదు. ఈ క్రమంలో బీజేపీ గెలిచిందని మరోవైపు వినిపిస్తున్నమాట. టీచర్ ఎమ్మెల్సీపై అధికార కాంగ్రెస్ పెద్దగా ఫోకస్ చేసిన సందర్భం లేదు.బీఆర్ఎస్ తీసుకొచ్చిన జీవో 317 పై వ్యతిరేకంగా ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతున్నాయి. బీజేపీ గెలుపు వెనుక ఇది కూడా ఓ కారణమని అంటున్నారు. ఈ విషయంపై అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టింది. న్యాయ నిపుణులతో మంతనాలు చేస్తోంది. కొద్దిరోజుల్లో ఈ అంశం కూడా ఓ కొలిక్కి వచ్చే అవకాశముంది. జరుగుతున్న పరిణామాలు, ఫలితాలు చూస్తేంటే ఉత్తర తెలంగాణలో బీజేపీ క్రమంగా పాగా వేస్తుందనే చెప్పాలి.

## నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం..

**హైదరాబాద్ :** ఇంటర్ వార్షిక పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మూడు గంటలపాటు పరీక్షలు నిర్వహిస్తారు. విద్యార్థులను కాస్త ముందుగానే అంటే 8 గంటలకే సెంటర్‌లోకి అనుమతించారు. అలాగే 9.05 గంటలకు వచ్చిన విద్యార్థులను కూడా అధికారులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రశాతంగా మొదలయ్యాయి. బుధవారం ఉదయంఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు రెండో భాష పేపర్ 1కు పరీక్ష జరిగింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం మూడు గంటల వరకు పరీక్ష జరగగా.. విద్యార్థులను గంట ముందు నుంచే అంటే ఉదయం 8 గంటల నుంచే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. ఇక పరీక్ష మొదలయ్యాక 9.05 నిమిషాలకు వచ్చిన విద్యార్థులను కూడా పరీక్షకు అనుమతించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. తొలిరోజు పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులకు వాచ్‌లు, సెల్‌ఫోన్లు, క్యాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను లోనికి అనుమతించలేదు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు నేటి నుంచి మార్చి 19వ తేదీ వరకు జరగనున్న సంగతి తెలిసిందే.అలాగే మార్చి 6 నుంచి అంటే రేపట్నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. వీరికి మార్చి 20వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరవుతున్నారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో 29,992 మంది ఇన్విజిలెటర్లు, 72 మంది ఫ్లయింగ్‌స్కాడ్, 124 సిట్టింగ్ స్కాడ్‌లతోపాటు, అబ్జర్వర్లు కూడా ఇంటర్ పరీక్షల విధుల్లో పాల్గొంటున్నారు. ఇక పరీక్షకేంద్రాల వద్ద 100 మిటర్ల దూరంలో బీఎన్ఎస్ 163 (144 సెక్షన్) అమల్లో పెడుతున్నారు. ఇది మార్చి 20వ తేదీ వరకు కొనసాగుతుంది. సీసీ కెమెరాల నీడలో పోలీసు బందోబస్తు మధ్య పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. ఎక్కడా ఎలాంటి అవాంచిత సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి నిఘా పెట్టినట్లు అధికారులు తెలిపారు.

## అక్క కళ్లల్లో ఆనందం కోసం

**హైదరాబాద్ :** హైదరాబాద్ మలక్‌పేటలో వివాహిత శిరీష మర్డర్ కేసులో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. శిరీషకు మత్తుమందు ఇచ్చి చంపిన భర్త, ఆయన సోదరి చంపినట్లు పోలీసులు గుర్తించారు. భర్త వినయ్‌తో పాటు సోదరి సరితను పోలీసులు అరెస్టు చేశారు. సరిత అక్రమ సంబంధం బయట పెట్టినందుకే శిరీషను హత్య చేసినట్లు తెలుస్తోంది. తన అక్రమ సంబంధం గురించి అందరికీ చెబుతోందని శిరీషతో సరిత గొడవ పడింది. కొద్ది నెలల క్రితం అమెరికా నుంచి వచ్చింది సరిత. ప్రస్తుతం ఒకే ఆస్పత్రిలో శిరీష, సరిత నర్సులుగా పనిచేస్తున్నారు. అందరూ కలిసి ఒకే ఇంట్లో ఉంటుండడంతో శిరీషకు సరిత మత్తుమందు ఇచ్చి చంపేసినట్లు పోలీసుల విచారణలో గుర్తించారు.హత్య విషయం తెలిసినా దాన్ని బయటపెట్టకుండా తన సోదరితో కలిసి శిరీష మృతదేహాన్ని భర్త వినయ్ మాయం చేయాలనుకున్నట్లు పోలీసులు గుర్తించారు. శిరీషకు మత్తుమందు ఇచ్చి, స్పృహ కోల్పోయిన తర్వాత ఊపిరాడకుండా చేసి చంపినట్లు పోలీసులు తేల్చారు. హత్యను సహజ మరణంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు సరిత, వినయ్. శిరీష చనిపోయిన అనంతరం గుండెపోటు వచ్చిందంటూ శిరీష మేనమామకు వినయ్ ఫోన్ చేశాడు. తాను వచ్చేవరకు మృతదేహాన్ని అక్కడే ఉంచాలని మేనమామ చెప్పాడు. శిరీష మేనమామ వచ్చేలోపే డెడ్ బాడీని తరలించడంతో అనుమానం వచ్చింది.పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీసీ కెమెరాల ద్వారా అంబులెన్స్‌ని మేనమామ ట్రేస్ చేసి పట్టుకున్నారు. మృతదేహానికి పోస్ట్ మార్టమ్ చేసిన డాక్టర్లు.. హత్యగా ప్రాథమిక నిర్ధారణకొచ్చారు. దీంతో అక్కను తమ్ముడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# రాజ్యాంగం చట్టాలు ఏ దిక్కున ప్రయాణిస్తున్నాయి...

- మండలంలో అన్యాయాలు అక్రమాలు జరుగుతుంటే చట్టాలు పనిచేయడం లేదు అధికారులకు
- కొంతమంది అధికారులు ఏకంగా చట్టాలను చేతుల్లోకి తీసుకొని ఆడిందే ఆటగా ఇష్ట రాజ్యంగా వ్యవహరిస్తున్నారు
- అక్రమ మట్టిదంధ తో మొదలు పెడితే పలుకు రాళ్ల వ్యవహారం వరకు అధికారుల చేతివాటం జోరుగా కనిపిస్తుంది
- మైనింగ్ అధికారులు లేక అధికారులకు ఇష్టరాజ్యం తాను చెప్పిందే వేదం అన్నట్లుగా మనోహరాబాద్ మండలంలో చట్టాలు ఉల్లంఘిస్తున్న అధికారులు

మనోహరాబాద్, మార్చ్ 05 ( ప్రజా జ్యోతి )

మనోహరాబాద్ మండలంలో రాజ్యాంగం చట్టాలు పనిచేయడం లేదంటూ కొంతమంది అధికారులు చట్టాలని చేతిలోకి తీసుకొని ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మైనింగ్ అధికారులు లేక అక్రమంగా మట్టి తరలించే రవాణా మాఫియాకు రాత్రి వేళల్లో పలుకు రాళ్ల రవాణా అడ్డుకోవడానికి అధికారులకు చట్టాలు గుర్తుకు రావడం లేదా అని పాలవుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలో ఎన్నో అక్రమాలు జరుగుతున్న చట్టాలను ఉల్లంఘిస్తున్న అధికారులు రైతుల రిజిస్ట్రేషన్ తో మొదలుపెట్టుకొని ఎన్నో అక్రమాల జరుగుతున్న చట్టం నా చేతిలోనే ఉంది కదా అని అధికారులు ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. హైదరాబాద్ కూతవేటు దూరంలో ఉన్న కాళ్ళ కల్, జాతీహార గారికి ఆనుకొని ఉన్న కొంత మంది రైతుల భూములు కొనుగోలు చేసి ఒక్కో భూమి రెండు సార్లు భూ రిజిస్ట్రేషన్లు చేసి లే అవుట్లు నిర్మాణం ఏర్పాటు చేసిన మరి కొంతమందిని వారిని ఆసరాగా చేసుకొని ఏకంగా కబ్జాలకి పాల్పడుతున్నారు. మనోహరాబాద్ మండలంలో ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులకు చట్టాలు గుర్తుకు రావడం లేదా అని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. మెదక్ జిల్లాలో రెండో పారిశ్రామిక ప్రాంతం గా చెప్పుకోబడిన కళ్ళకల్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం, కొండాపూర్, పరిశ్రమలలో తయారయ్యే ముడి సరుకులు ఒక్క వే బిల్ తో మూడు రోజులపాటు ఒకే వే బిల్ పై సరుకులు తరలిస్తున్న పట్టించుకునే అధికార కరువాయాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చట్టాలను కాలయాపన రాస్తున్న అధికారులకు ఇలా చేస్తే పారిశ్రామిక ప్రాంతమైన గ్రామాలలో నకిలీ దంతాలు ఎన్నో జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం గమన హారం. సివిల్ సప్లై మొదలుకుంటే మైనింగ్ ధాబా హోటల్ ఇతరత్రా చెప్పుకుంటే ఎన్నో ఉన్నాయి. ఇలాంటివన్నీ గాలికి వదిలేసి చట్టమే నా చేతిలో ఉంది కదా అని అధికారులు పనితీరు వ్యవహరిస్తున్నారు. హైదరాబాద్ పూత వేటు దూరంలో ఉన్న పారిశ్రామిక ప్రాంతమైన మనోహరాబాద్, నకిలీ దందాలకు అడ్డ గాని చెప్పుకోవచ్చు నకిలీ మద్యంతో మొదలుకుంటే గంజాయి వరకు ఎన్నో దందాలు కొనసాగుతూ ఉన్నాయి. అయినా అధికారుల ముందు ఈ చట్టం పనికి వస్తలేదని పలువురు వాక్యానిస్తున్నారు. ఇలాగే గాలికి వదిలేస్తే అధికారులకు చట్టాల చుట్టాలుగా మారేటట్లుగా ఉన్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణం ఎంపీడీవో చంద్రశేఖర్

అల్లాదుర్గం మార్చి 05 (ప్రజాజ్యోతి)



మండల పరిషత్ ఇన్చార్జ్ ఎంపీడీవోగా గత మూడు సంవత్సరాలుగా సేవలందించిన కే శంకర్‌కు అల్లాదుర్గం మండల ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. క్రింది స్థాయి ఉద్యోగుల పట్ల ప్రేమాభిమానాలు చూపుతూ వృత్తిపట్ల అంకితభావంతో పని చేసేవారని గుర్తు చేశారు. పని చేసిన రోజులలో పై అధికారుల ప్రశంసలు పొందడమే కాకుండా మండలానికి మంచి పేరు తేవడం గర్వ కారణం అన్నారు. ఇలాంటి అధికారి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరమని అయిన ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వ సాధారణ మని పేర్కొన్నారు. బదిలీపై వెళ్లిన ఇన్చార్జి ఎంపీడీవో శంకర్ మాట్లాడు తూ అల్లాదుర్గం మండలంలో మూడు సంవత్సరములు పని చేసిన ఒదుకు గర్వంగా ఉందని అందరి సహకారంతోనే ప్రజలకు మంచి సేవలు అందించామని పేర్కొన్నారు. తన తోటి ఉద్యోగుల సహకారం మరువలేనిదని కొనియాడారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్. జూనియర్ అసిస్టెంట్ సజ్జత్ అలీ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాల్ రెడ్డి గెలుపు- పీఆర్టియూకి మలుపు!!

(ప్రజా జ్యోతి) /మార్చ్/ 5/2025/



నారాయణ పేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి నేడు PRTU TS కృష్ణ మండల శాఖ ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవాలకి ముఖ్య అతిథిగా నారాయణ పేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి, మండల అధ్యక్షులు దండు శేఖర్, ప్రధాన కార్యదర్శి యం ఆర్ అజయ్, గౌరవ అధ్యక్షులు యన్ శివరాజ్, అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు తిరుమల రావులతో కూడిన బృందం ZPHS ముడుమాల, ZPHS గుడెబల్లూర్, ZPHS కృష్ణ, ZPHS కున్సి, KGBV కృష్ణ పాఠశాలలోని ఉపాధ్యాయులకు మిఠాయిలు పంచి, శుభాకాంక్షలు తెలుపుతూ నల్లగొండ-ఖమ్మం-వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో PRTU TS రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పింగళి శ్రీ పాల్ రెడ్డి గెలవడం మరియు కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో రెండవ స్థానంలో నిలిపిన PRTU TS కార్యకర్తలందరికీ నారాయణ పేట జిల్లా శాఖ పక్షాన పేరు పేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎవరెన్ని విమర్శలు చేసిన, ఉపాధ్యాయుల సమస్యల విషయంలో ప్రభుత్వాన్ని ఒప్పించి, మెప్పించి పరిష్కారించే ఏకైక సంఘం పీఆర్టియూ అని ఉపాధ్యాయులందరు ఋజువు చేశారని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా నిలిచి గెలిచిన సంఘం ఒక్క పీఆర్టియూ మాత్రమే అని గుర్తుంచుకోవాల న్నారు. ఇక ముందు కూడా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విషయంలో పీఆర్టియూ సంఘం యొక్క నిబద్ధతత అలాగే కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిజాముద్దీన్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గణేష్ సింగ్, కిశోర్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవి, నరేందర్, జిల్లా ఉపాధ్యక్షులు విరుపాక్షప్ప, యం రమేష్, పి శ్రీనివాసులు, షాహీన్, రంగారావు, సంతోషీ, మండల కార్యవర్గ సభ్యులు చంద్ర శేఖర్, కుర్మన్న, శ్రీనివాసులు, మీనా కుమారి, గాయత్రి, కలిమొద్దీన్, అర్జున్, రాజన్న, ఆనంద, ఖాసిం అలీ, నర్సిములు, నాగరాజు,లక్ష్మీ, గోపాల్, షాలిని థెరిసా, పద్మమ్మ, అశోక్, అనిత, రఘు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన: ఎస్సై వెంకట్ రెడ్డి



సిర్గాపూర్ మార్చి 05(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్సై వెంకట్ రెడ్డి బుధవారం నల్లవాగు గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని అన్నారు. ద్విచక్ర వాహనం నడిపే వ్యక్తి కచ్చితంగా 18 సం" పై బడి ఉండాలి, డ్రైవింగ్ లైసెన్స్ తప్పకుండ కల్గి ఉండాలన్నారు. తప్పని సరిగా శిరస్త్రం(హెల్మెంట్) ధరించాలన్నారు. వాహనానికి ఇన్సూరెన్స్, ఆర్సీ, వాహనానికి సంబందించిన దృవ పత్రాలు కలిగి ఉండాలన్నారు. సిగ్నల్స్ వద్ద నిబంధనలు, జీబ్రా క్రాసింగ్, మలుపుల వద్ద ఎండికెటర్స్ పలు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన, చట్టాలపై అవగాహన బాల్య వివాహం, సైబర్ నేరాలు, పోక్సో చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది, గురుకుల ప్రిన్సిపాల్ తిరుపతయ్యా, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్, సైకిల్ లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



అడ్డాకుల. మార్చి 05 ( ప్రజా జ్యోతి)

అడ్డాకుల మండలం పొన్నకల్, కొంకుంట్ల మండలం అప్పంపల్లి గ్రామాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు జీఎంఆర్ సేవా సమితి ద్వారా ప్రత్యేకంగా తయారుచేసిన స్టడీ మెటీరియల్ తో పాటు కాలినడకన పాఠశాలకు వచ్చే విద్యార్థినిలకు ఉచితంగా సైకిల్ లను దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ డే వాల్ పోస్టర్ 2025 విడుదల

టీజీవో భవన్లో ఈరోజు టీజీవో హైదరాబాద్ జిల్లా మహిళా విభాగం ఉమెన్స్‌డే వాల్ పోస్టర్ 2025 విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమ ముఖ్య అతిథి గౌరవ శ్రీ ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ మరియు బి శ్యాం అసోసి ప్రెసిడెంట్ కార్యక్రమం అధ్యక్షత వహిస్తున్న ఎంబి కృష్ణ యాదవ్. కార్యదర్శి ఏమే ఖాదర్. అసోసియేట్ ప్రెసిడెంట్ ఆశన్న. టీజీవో హైదరాబాద్ జిల్లా శాఖ మహిళలు అన్నిరంగంలో ముందుండాలని జిల్లా మహిళా విభాగాన్ని ఈరోజు ప్రకటించిన ఏలూరు శ్రీనివాసరావు గారు. హైదరాబాద్ జిల్లా మహిళా భాగం చైర్పర్సన్ గా శ్రీమతి ఇంజులా రెడ్డి. కన్వీనర్ గా సునీత జోషి. వైస్ చైర్ పర్సన్ గా చంద్రజ్యోతి. కేపీ జయ. నీరజరెడ్డి. కోకన్వీనర్‌గా అమరావతి యాదవ్. జి పావని. ట్రెజరర్ గా వందన. ఎగ్జిట్ మెంబర్లు ప్రవంతి. ఇందిరా..పరమేశ్వర్ రెడ్డి. జి వెంకటేశ్వర్లు. శోకతు హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు తదితరులు.

## నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి

**- డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు**



నాగర్ కర్నూల్ మార్చ్ 5 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో నేడు డివైఎఫ్ఐ సభ్యత్వ క్యాంపియన్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు యువతి యువకులకు అందిస్తూ ఉద్యోగ క్యాలెండర్ ను ప్రకటిస్తామని చెప్పిన హామీలు ఏమయ్యాయి అని వారు ప్రశ్నించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి 4000 రూపాయలు అందిస్తామని చెప్పిన పాలకులు నాటి మాటలు నేటి మూటలుగా మాత్రమే మిగులాయని వారు విమర్శించారు నాగర్ కర్నూల్ జిల్లాలో పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఉపాధి అవకాశాల కోసం ఉద్యోగ అవకాశాల కోసం ఎంతోమంది నిరుద్యోగులు ప్రిపేర్ అవుతున్నారు వారిని దృష్టిలో పెట్టుకొని ఉచిత కోచింగ్ సెంటర్ లని ప్రారంభించాలని కోరారు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యాన్ని పూర్తిస్థాయిలో ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కురుమూర్తి సాయి రంజిత్ అరవింద్ చందులు పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ లో క్రయ విక్రయాలు లేక వెల వెల పోతున్న రిజిస్ట్రేషన్ కార్యాలయం




కుత్బుల్లాపూర్ మార్చ్ 5(ప్రజా జ్యోతి )

యల్.ఆర్.యస్ దరఖాస్తు చేసుకొని 75 శాతం డబ్బులు కట్టి ఉంటేనే రిజిస్ట్రేషన్‌లు జరుగుతాయిని ఆన్ లైన్‌లో చూపిస్తుంది తద్వారా క్రయ విక్రయా దారులు అయోమయంలో పడ్డారు ఒకవేళ కొనుగోలు చేసిన ప్లాటు ఏఫ్.టి.యల్ ఉందా, బఫర్ జోన్ లో ఉందా, కాలువలో ఉందా కూడ తెలియదు ఒకవేళ కొన్న తదుపరి ప్రోసీడింగ్ ఆర్డర్ రానిచో విక్రయదారుడు నగదు తిరిగి ఇస్తాడని చాలామంది అనుమాన పడుతున్నారు కావున ఇట్టి విషయమై సంబంధిత జిహెచ్ఎంసి అధికారులు ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చినచో రిజిస్ట్రేషన్లు జరిగే అవకాశం ఉంది లేనిచో క్రయ విక్రయాలు పడిపోయే అవకాశం ఉన్నందున తక్షణమే స్పష్టమైన హామీ ఇవ్వాలని వినియోగదారులు కోరుకుంటున్నారు.

## టన్నెల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు మళ్లీ మోరాయించిన కన్వేరా బెల్ట్

**- సొరంగంలో పనుల్లో జాప్యం**

**- ఎస్ ఎల్ బి సి టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ సహాయక చర్యల పురోగతిపై సమీక్ష**

నాగర్ కర్నూల్ మార్చ్ 5( ప్రజా జ్యోతి ప్రతినిధి)



ఎస్ ఎల్ బి సి టన్నెల్లో కొనసాగుతున్న సహాయక చర్యలు, మళ్లీ కన్వేరా బెల్టు మోరయించడం ద్వారా పనుల్లో జాప్యం జరుగుతుంది, ఇదిలా ఉండగా బుధవారం SLBC టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్ లో సహాయక చర్యలను సమీక్షించేందుకు డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదవత్ సంతోష్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో సహాయక బృందాలు కొనసాగిస్తున్న పనులను విభాగాల వారీగా విశ్లేషించారు. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కల్నల్ పరీక్షిత్ మెహర టన్నెల్ బోరింగ్ మెషిన్ నమూనా తో అధికారులకు టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యలను వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ చివరి భాగంలోనీ శిథిలాలను తొలగించడం జరిగిందని, రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్న సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తూ శిథిలాలను తొలగిస్తూ, గ్రౌండ్ పెనిట్రేటింగ్ రాడార్ గుర్తించిన సర్ఫేస్ డిస్టర్బెన్స్ ప్రాంతాలలో మట్టితీత పనులు వేగంగా జరుగుతున్నాయని, డీ వాటరింగ్ ప్రక్రియ వేగంగా జరుగుతుందని, టన్నెల్ బోరింగ్ మిషన్ ఎడమవైపు నుండి వాటర్ జెట్‌ల ద్వారా బురదను తొలగించే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్‌లో పాల్గొంటున్న సహాయక బృందాలు సమన్వయంతో నిరంతరం శ్రమిస్తున్నాయని వివరించారు. రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్న సహాయక బృందాలుతో పాటు ఢిల్లీ నుండి వచ్చిన నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ ప్రతినిధుల బృందం, ఎస్ ఎల్ బి సి టన్నెల్ ప్రమాద ప్రదేశంలో రోబోటిక్ సేవల కొరకు హైదరాబాద్ కు చెందిన ఎన్ వి రోబోటిక్స్ ప్రతినిధుల బృందం టన్నెల్లోకి వెళ్లినట్లు తెలిపారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ఎడమవైపు నుండి వాటర్ జెట్‌ల ద్వారా బురదను తొలగించే పనులు ఎస్ డి ఆర్ ఎఫ్ బృందాల ద్వారా వేగంగా జరుగుతున్నాయని వివరించారు. టన్నెల్ లో పల ఉన్న టన్నెల్ బోరింగ్ మిషన్ పై పేరుకుపోయిన మట్టిని తొలగించేందుకు వాటర్ జెట్‌లను ఉపయోగించుకున్నట్లు వాటి పని తీరును అధికారులకు డెమో ద్వారా వివరించారు. కన్వేయర్ బెల్టు పునరుద్ధరించామని దానికి సంబంధించిన కమీషనింగ్ పని పూర్తి చేస్తున్నట్లు, రెస్క్యూ ఆపరేషన్‌లో ఎదుర్కొంటున్న ఆటంకాలను అధిగమిస్తూ సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు వివరించారు. టన్నెల్ లోపల వెంటిలేషన్, లైటింగ్ సదు పాయాలను ముందుకు పొడిగించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, టీఎస్ఎస్పీడీసీఎల్ సిఎండి ముషారఫ్ అలీ, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, కల్నల్ పరీక్షిత్ మెహ్రా, ఎన్డీఆర్ఎఫ్ అధికారి ప్రసన్న, హైడ్రా, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ఎస్డీఆర్ఎఫ్ అధికారి, ఫైర్ సర్వీసెస్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, ర్యాట్ మైనర్స్, జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా లక్నో డైరెక్టర్ అయోధ్య ప్రసాద్ తప్లియాల్,, హైదరాబాదు డైరెక్టర్ శైలేంద్ర కుమార్, దక్షిణ మధ్య రైల్వే డివిజన్ మెకానికల్ ఇంజనీర్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## జన్మనిచ్చిన తల్లిదండ్రుల రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిది

అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 05(ప్రజా జ్యోతి)

ప్రతి విద్యార్థి జీవితంలో జన్మనిచ్చిన తల్లిదండ్రుల పాత్ర చాలా గొప్పదని తండ్రి తన రక్తాన్ని చెమటగా మార్చి తమ పిల్లలను పెంచి పోషిస్తాడని, ఇంటిలో తల్లి సంసార బాధ్యతలను చక్కబెడుతూ తమ పిల్లలకు ఆలనా పాలన అందించి పెంచి ప్రయోజకులుగా తీర్చిదిద్దుతారని, తల్లిదండ్రుల గొప్పదనాన్ని గుర్తించి ప్రతి విద్యార్థి వారికి తమ వంతు అండదండలు అందించి వారి సేవలో తరించాలని శ్రీ చైతన్య పాఠశాలల ఏజీఎం సతీష్ విద్యార్థులకు హితబోధ చేశారు.స్మార్ట్ లివింగ్ కార్యక్రమంలో భాగంగా కేశవపురి బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలలో ఫ్యామిలీ బ్లూమ్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యం విద్యార్థులకు తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులపై గౌరవ మర్యాదలు పెంపొందించేలా పాదపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లలు పాదపూజ నిర్వహించి తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకున్నారు. చదువుతో పాటు ఆటపాటల్లో విద్యార్థులను ముందు వరసలో నిలుపుతూ పాదపూజ అనే ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ చైతన్య పాఠశాలల యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రుల అభినందించారు. ఈ సందర్భంగా ఏజీఎం సతీష్ మాట్లాడుతూ కుటుంబంలో సంతోషాలు వెల్లివిరిసిన రోజే పాఠశాలలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండా చదువు పై శ్రద్ధ చూపిస్తారన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ జన్మనిచ్చిన తల్లిదండ్రులు అందించే విలువైన సలహాలు సూచనలు విద్యార్థులు పాటిస్తూవారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు కుటుంబ సంబంధాల యొక్క గొప్పదనాన్ని తెలియ జేసేందుకు తాము ఎప్పుడూ ముందు వరుసలో



ఉంటామన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి విద్యార్థులకు పలు విలువైన సలహాలు సూచనలు అందజేశారు. తమ విలువైన సమయాన్ని వెచ్చించి పాదపూజ కార్యక్రమానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి అకాడమిక్ డీన్ అలీ అహ్మద్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఆర్ఐ రవీందర్ రెడ్డి, కోఆర్డినేటర్ జితేందర్, ప్రైమరీ ఇన్చార్జ్ కవిత, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ మాలతి, ఏవో శేఖర్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ గురు రావిదాస్ మహారాజ్ 640 జయంతి ఉత్సవాలు

**- చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించిన కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**

బాలానగర్, మార్చి 05 (ప్రజా జ్యోతి) :

కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ లాల్ బహదూర్ శాస్త్రి నగర్ లో సేవాలాల్ మొచ్చి సంఘం ఆధ్వర్యంలో సంత్ గురు రావిదాస్ మహారాజ్ 640 జయంతి వేడుకల్ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మోచి సంఘం పెద్దలు లక్ష్మణ్, సంతోష్, సంజీవ్, జయ ప్రకాష్, గౌస్, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎగ్జామ్ సెంటర్స్‌కు స్టూడెంట్స్ ను పంపిస్తున్న శ్రీ చైతన్య కాలేజ్ చరకా భవన్ యాజమాన్యం



కుత్బుల్లాపూర్,మార్చి 5(ప్రజా జ్యోతి):

భౌరంపేట్‌లో గల శ్రీ చైతన్య కాలేజ్ చరకా భవన్ బాయ్స్ క్యాంపస్ రెసిడెన్షియల్‌లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ మరియు సెకండ్ ఇయర్ స్టూడెంట్స్ ఉంటారు. బుధవారం రోజున ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎగ్జామ్స్ స్టార్ట్ కావడంతో కాలేజ్ స్టూడెంట్స్ కు వివిధ కాలేజీల్లో ఎగ్జామ్ సెంటర్లు పడడంతో ఉదయం 6 గంటల నుండే పిల్లలకు టిఫిన్ (ఇడ్లి)ఏర్పాటు చేసి, కాలేజ్ వెహికిల్స్ మరియు ప్రయివేట్ వెహికిల్స్ అరేంజ్ చేసి ఎగ్జామ్ టైం కు వన్ అవర్ బిఫోర్ చేరుకునే విధంగా అన్ని ఏర్పాట్లు చేశామని కాలేజ్ అకాడమిక్ ప్రిన్సిపాల్ వీరబాబు, అడ్మిన్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ తెలిపారు. ఫస్ట్ బస్ ముందర కొబ్బరికాయ కొట్టి,పూజచేసి పంపించడం జరిగిందని అంతే కాకుండా ఒక బస్ కు ముగ్గురు లేదా నలుగురు ఇన్చార్జి లను ఏం ప్రాబ్లం రాకుండా బస్ వెంబడి ఉంటారని, అడ్వాన్స్ గా పిల్లల హాల్ టికెట్ జిరాక్స్ కూడా వీరి వద్ద ఉంటాయని అన్నారు. ఎగ్జామ్స్ మంచిగా రాయండి అని, బెస్ట్ ఆఫ్ లక్ అని దగ్గర ఉండి పిల్లలను ప్రిన్సిపాల్ బస్సు ఎక్కించడం జరిగింది.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



జహీరాబాద్, మార్చి 05( ప్రజా జ్యోతి న్యూస్ )

స్థానిక శ్రీ మాణిక్ ప్రభు ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవాన్ని జరుపు కున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు డీఈవోగా శ్వేత, ఎంఈఓ గాయత్రి, ప్రిన్సిపాల్ గా విగ్నేష్, మిగతా విద్యార్థులు టీచర్లుగా తమ విధులను నిర్వర్తించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటయ్య బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. తదుపరివారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు సంస్కారం ఎంతో ముఖ్యమని తెలియజేశారు మరియు విద్యార్థులు జీవితంలో లక్ష్యాల వైపు అడుగులు వేస్తూ తమ గమ్య స్థానాలను చేరుకోవాలని ఉన్నతమైన ఆశయాలతో కూడిన జీవితం గడపాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు కల్పన నాగలక్ష్మి శివశంకర్ అనిత సువర్ణ సోని లక్ష్మి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 31 వరకు 25 శాతం రాయితీతో అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణ

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- మున్సిపాలిటీలలో 100% పన్నులు వసూలు చేయాలి
- మున్సిపల్ కమిషనర్లు బిల్ కలెక్టర్ లతో ప్రతిరోజు రివ్యూ చేయాలి.
- ప్రాపర్టీ టాక్స్ వాటర్ బిల్స్ 100% వసూలు కావాలి పనిచేయని సిబ్బంది పై చర్యలు.
- హెచ్ఎండిఏ పరిధి చెరువులు కుంటలు వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలి
- హెచ్ఎండిఏ , మున్సిపాలిటీల అధికారులతో కలెక్టర్ సమీక్ష



సంగారెడ్డి ,మార్చి 5, ప్రజాజ్యోతి

అనధికార లేఔట్ల క్రమబద్ధీకరణకు ఈనెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకుంటే 25 శాతం రాయితీ లభిస్తుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో హెచ్ఎండిఏ పరిధి, జిల్లా లోని మున్సిపాలిటీల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణలో అనుమానాలు ఇబ్బందులు ఎదురైతే సంబంధిత మున్సిపల్ కార్యాలయాల్లోని హెల్ప్ డెస్కులో సంప్రదించాలని జిల్లాలోని అర్హులైన వారందరూ గడువులోగా తమ ప్లాట్లను రెగ్యులరైజ్ చేసు కోవాలన్నారు. గత సెప్టెంబర్ 2024లో ప్రభుత్వం జారిచే చేసిన మార్గదర్శకాలు ప్రకారం కొన్నిదరఖాస్తులు క్రమబద్ధీకరణ జరిగినట్లు తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు. ఎల్ఆర్ఎస్ ఫ్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో కుసుమ చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చన్నారు. ఎల్లారాస్ దరఖాస్తు ఆమోదించే వాటికి మార్చి 31వ తేదీ వరకు కనుబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములు 25% మిన హాయింపు ఉంటుందన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నీ నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు స్వీకరించి ఎల్ఆర్ఎస్ కోసం మునిసిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా తమ లేఅవుట్లను క్రమబద్ధీకరణ చేసుకోవాలన్నారు. ఈనెల 31 వరకు ప్రభుత్వ అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలి అన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు ప్రాపర్టీ టాక్స్ వసూలు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లా లో ని 12 మున్సిపాలిటీల అధికారులు బిల్లు కలెక్టర్లతో ప్రతిరోజు రివ్యూ నిర్వహించాలన్నారు. ప్రాపర్టీ టాక్స్ వాటర్ బిల్స్ 100% వసూలు చేయాలన్నారు బిల్ కలెక్టర్ లు రోజువారి టార్గెట్ పూర్తి చేయాలన్నారు.టార్గెట్ పూర్తి చేయని మున్సిపల్ సిబ్బందికి మేమోలు తప్పవని హెచ్చరించారు. పన్నుల వసులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. కొత్తగా ఏర్పాటు అయిన 4 మున్సిపాలిటీలలో జిపి ల నుండి అసెస్మెంట్‌కు సంబంధించిన రికార్డులన్నీ స్వాధీనం చేసు కోవాలన్నారు. హెచ్ఎండిఏ పరిధి చెరువులు, కుంటల ఆన్లైన్ ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఆన్లైన్ ప్రక్రియకు సంబంధించి ప్రైమరీ, తుది జాబితాను వెంటనే సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్, నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, టౌన్ ప్లానింగ్ అధికారులుయూ, సర్వే ల్యాండ్ రికార్డ్ అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. .

## ఫిబ్రవరి 25లో సోనాలికా మొత్తం 10,493 ట్రాక్టర్ల అమ్మకాలతో ముందుకు సాగింది

- దేశీయ వై టి డి ఫిబ్రవరి 25 ట్రాక్టర్ల అమ్మకాలలో అత్యధిక రికార్డును నమోదు చేసింది



శేరిలింగంపల్లి,మార్చి 05 (ప్రజాజ్యోతి):

భారతదేశపు నంబర్ 1 ట్రాక్టర్ ఎగుమతి బ్రాండ్ సోనాలికా ట్రాక్టర్స్ ఫిబ్రవరి 25లో 10,493 మొత్తం ట్రాక్టర్ల అమ్మకాల అద్భుతమైన ప్రదర్శనతో ఎఫ్ వై 25 చివరి దశల్లోకి ప్రవేశించింది. ఉత్తమ ఉత్పత్తి సేవలను అందించడంలో దాని బలమైన ప్రధాన విలువలను ఉపయోగి చుకుంటూ, కంపెనీ 1,13,279 ట్రాక్టర్ల అత్యధిక దేశీయ వై టి డి ఫిబ్రవరి 25 అమ్మకాలను, అధిగమించిన పరిశ్రమ వైటీడీ పనితీరును కూడా చేరుకుంది. రైతులు నిజంగా అజేయమైన ఫలితాలను,సమృద్ధిగా విజయాన్ని సాధించడానికి ఆవిష్కరణ ,బలాన్ని నిర్ధారించడం ద్వారా సోనాలికా భారతదేశ వృద్ధి ప్రయాణానికి చురుకుగా దోహదపడుతుంది. సోనాలికా తన అద్భుతమైన ప్రయాణంలో పాల్గొన్న అన్ని వాటా దారుల కు సమగ్ర వృద్ధిని లక్ష్యంగా చేసుకుంటూ రైతుల ఆకాంక్షలను విజయాలుగా మార్చాలని నమ్ముతుంది.రైతులకు ఉత్పాదకత స్థిరత్వాన్ని సమిష్టిగా అందించే శక్తివంతమైన మరియు అధునాతన సాంకేతికతతో కూడిన ట్రాక్టర్ల యొక్క ఉత్తమ మిశ్రమాన్ని కంపెనీ నిరంతరం తయారు చేస్తోంది. సాంకేతికతకు అతీతంగా, సోనాలికా స్థిరమైన వృద్ధిని అందించడానికి కట్టుబడి ఉంది, పర్యావరణ అనుకూల పద్ధతులను స్వీకరించడం మరియు గ్రామీణ సమాజాలను ఉద్ధరించే చొరవలను ప్రోత్సహిస్తుంది. అద్భుతమైన పనితీరు పై తన ఆలోచనలను పంచు కుంటూ, ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ...ఫిబ్రవరి'25 లో 10,493 ట్రాక్టర్ల అద్భుతమైన అమ్మకాలను నమోదు చేయడం మాకు చాలా ఆనందంగా ఉంది, ఇది దేశీయ వై టి డి ఫిబ్రవరి'25 అమ్మకాలలో ఇప్పటివరకు అత్యధికంగా ఉంది మరియు పరిశ్రమ పనితీరును అధిగమించింది. సోనాలికా ఎల్లప్పుడూ మా అధునాతన వ్యవసాయ సాంకేతికతలు భౌగోళిక ప్రాంతాలలో మరియు అనువర్తనాల్లో అత్యుత్తమమైన వాటి కంటే మెరుగ్గా అధిక పంట దిగుబడిని పెంచేలా చూసుకుంటుంది. అన్ని వాటాదారులకు సమగ్ర వృద్ధిని లక్ష్యంగా చేసుకునే మా ప్రధాన విలువలతో, ఆవిష్కరణలు, ఆపలేని వృద్ధితో అభివృద్ధి చెందుతున్న రైతుల కోసం భవిష్యత్తును నిర్మించడానికి మేము కట్టుబడి ఉన్నాము.

## మట్టిని తరలిస్తున్న టిపర్ల్ పట్టివేత



కేశంపేట మార్చి 5 ( ప్రజా జ్యోతి)

కేశంపేట మండల కేంద్రంలో ని భైర్ఖన్ పల్లి గ్రామ శివారులో అక్రమంగా రెండు టిపర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు బుధవారం ఉదయం నాలుగు గంటల సమయంలో రెండు టిప్పర్ల ను స్వాధీనం చేసుకున్నారు టి పర్ల. నెంబర్లు Ts 07UM 6339 AP 37 TE 7377 గల బండ్లను పోలీసులు స్వాధీనం చేసుకొని టి పర్ల యజమానులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ నరహరి తెలిపారు

# డేంజర్ మూల మలుపులు ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా

- కుప్పా నగర్ వద్ద పలు ప్రమాదాలు
- ఇప్పటికే ఇద్దరు వ్యక్తులు, మూగజీవాల మృతి
- సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్ కోసం ప్రయాణికుల డిమాండ్

జహీరాబాద్, మార్చ్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం మండలం కుప్పా నగర్ సమీపంలో ఏడు ప్రమాదకర రోడ్డు మలుపులు ఉన్నాయి. ఈ రోడ్డు మార్గం మీదుగా ఝ రాసంగం, రాయికోడ్, మునిపల్లి, వట్టిపల్లి, రే గోడు, అల్లాదుర్గ్ మండలాల ప్రజలు ప్రయాణిస్తుం టారు. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపో కలు సాగుతుంటాయి. మాచ్నూర్ నుంచి ఝరాసంగం వరకు రోడ్డు భవనాల శాఖ రోడ్లపై ఎలాంటి సూచిక బోర్డు గాని, స్పీడ్ బ్రేకర్లు గాని ఏర్పాటు చేయకపోవడంతో పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. కుప్పా నగర్ శివాజీ విగ్రహం సమీపాన ఇప్పటికే ఇద్దరు వ్యక్తులు ప్రమాదాల్లో మృతి చెందారు. పలు మూగ జీవాలు సైతం మృతి చెందాయి. కుప్పా నగర్ శివారు లోని జట్టప్ప బావి మూల, మల్లన్న గుట్ట క్రాస్ రోడ్, శివాజీ విగ్రహం, ప్రభుత్వ పాఠశాల, హైమద్ దర్గా, గొల్ల రవి పొలం వద్ద ప్రమాదకర మలుపులు ఉన్నాయి. ప్రమాద కరమైన మలుపుల వద్ద పలుచోట్ల స్పీడ్ బ్రేకర్ల, సూచిక బోర్డుల కోసం రోడ్ల భవనాల శాఖ అధికారులకు విన్నవించిన పట్టించుకో వడంలేదని



గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. జహీరాబాద్ నుంచి కుప్పా నగర్ మీదుగా రోడ్డు మార్గంలో ఎల్లమ్మ దేవాలయం నుంచి పోచమ్మ వాగు వరకు వాహనాలు అతివేగంగా రావడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కుప్పా నగర్ నుంచి మల్లన్న గట్టు, బర్దిపూర్, ఎల్గోయి వెళ్లే రహదారి మలుపులు ప్రమాదక రంగా ఉన్నాయి. అదేవిధంగా ఝరాసంగం గోలి గట్టు కింద రోడ్డు వంతెన వద్ద ఇరువైపులా రోడ్డు కుంగిపోయి ప్రమాదాలు చోటు జరుగు తున్నాయి. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కుప్పా నగర్ గ్రామస్తులు రోడ్డు పై బైఠాయించి రాస్తారోక చేస్తామన్నారు.

# కొడంగల్ నియోజకవర్గంలో మంజూరైన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి05:

కొడంగల్ నియోజకవర్గంలో మంజూరైన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.బుధవారం కొడంగల్‌లోని కడా కార్యాలయంలో నియోజ కవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు,సంక్షేమ కార్యక్రమాలపై వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్లు ప్రతీక్ జైన్, సిక్తా పట్నాయక్‌లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు నిర్మాణ పనులు, ఎలక్ట్రిసిటీ,త్రాగు నీరు, భగీరథ మిషన్ పైపు లైన్ లు,పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖల ద్వారా ఇప్పటికే మంజూరైన వివిధ నిర్మాణ పనులు ప్రారంభించిన వాటిని కాంట్రాక్టర్‌లతో పాటు జాయింట్ ఇన్స్పెక్షన్ పూర్తి అయిన పనులను నాలుగు నెలల్లో పూర్తి చేసి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇ డబ్ల్యు ఐ డి సి ద్వారా మంజూరరైన బి సి బాయ్స్, డిగ్రీ కళాశాల, బీసీ గురుకుల పాఠశాలలు,జూనియర్ కళాశాల నిర్మాణానికి మొదలు పెట్టిన పనులను వెంటనే పూర్తి చేయాలనీ అన్నారు.దౌల్తాబాద్ కె జి బి వి, పి ఎచ్ సి, బొంరాస్ పేట మండలాల్లో చేపట్టే పాఠశాల భవనము, అంగన్వాడీ, మహిళా సమాఖ్య బిల్డింగ్, గ్రామ పంచాయతీ బిల్డింగ్ పనులకు టెండర్‌లను పూర్తి చేయాలనీ, షాదీఖానా నిర్మాణానికి ప్లాన్ తయారు చేయాలని అధికారులను వారు ఆదేశించారు.ఆర్ అండ్ బి ద్వారా చేపట్టే పనులను వెటర్నరీ, వైద్య కళాశాలలకు సంబంధించిన పనులను త్వరలో మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు.దుద్యాల, హకీంపేట్



రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి, జరుగుతున్న ప్రతి పనికి సంబందించిన ఫోటోలను ప్రతి రోజు గ్రూపులో అప్లోడ్ చేయాలన్నారు. పనులు జరుగుతున్న క్రమం లో ఏవైనా సమస్య లు ఎదురైతే మా దృష్టి కి తీసుకురావాలన్నారు. ముఖ్యంగా వేసవి కాలం ఉన్నందున త్రాగు నీటి సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కొడంగల్‌లో నూతనంగా నిర్మాణం జరుగు తున్న ప్రభుత్వ ఆసుపత్రి బిల్డింగ్ మరియు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సమావేశంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, నారాయణపేట ఆర్డీఓ రామచందర్, పంచాయతీ రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ వసంత్ నాయక్, ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ లీలా వతి, ఈ డబ్ల్యూఐడిసి ఇఇ వై.వి రాంకుమార్, ఇంజినీరింగ్ విభాగం ఈఈలు, డిఇలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత కేసు నమోదు

నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి05:

నారాయణపేట జిల్లా మద్దూరు మండలం నాగంపల్లి గ్రామానికి చెందిన బంటు శేఖర్ మరియు జోగులాలప్ప అను ఇద్దరూ వారి యొక్క ట్రాక్టర్లు నెం.TS 38 9949, ట్రోలీ నెంబర్ TS 38 9970 మరియు TS 38 7543 గలవాటియందు నాగంపల్లి వాగు నుండి ఖాజీపూర్ గ్రామానికి అక్రమంగా ఇసుక తరలిస్తుండగా మధ్యరాత్రి ఒకటి గంటలకు ఖాజీపూర్ గ్రామ శివారులో పట్టుకొని కేసు నమోదు చేయడం జరిగింది అని ముద్దుగా ఎసై తెలిపారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాము అని తెలిపారు.



## కంపు కొడుతున్న మురుగు కాలువలు



జహీరాబాద్, మార్చ్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )

దుర్గంధంతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ అధికారులు ఝరాసంగం మండల కేంద్రంలోని 8వ వార్డులో మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతుంది. ఈ కాలువలో చెత్తా చెదారం నిండిపోవడంతో మురుగునీరు ప్రవహించే మార్గం లేక కాలువ నుంచి వెదజల్లే దుర్గంధం కారణంగా ఎప్పుడు ఎలాంటి రోగాలు బారిన పడవలసి వస్తుందోనని ప్రజలు బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. కాలనీలో నివ సించే ప్రజల ఇళ్ళ ముందు కాలువలో మురుగునీరు నిల్వఉంటున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ మురుగు కాలువ పక్కన ఎస్సీ సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో ఉన్న విద్యార్థులు ఈ మురుగు నీరు దుర్వా సనతో తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా దోమలు దాడి చేస్తుండడంతో మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధుల బారిన పడతా మేమోనని ఆందోళన చెందు తున్నారు. అధికారులు మాత్రం ఇలాంటి వాటిపై ఏమాత్రం దృష్టిపెట్టడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయాన్ని పలు మార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన వారి నుంచి ఎలాంటి స్పందన కని పించడం లేదంటూ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మురుగు నీరు నిల్వ ఉండకుండా వెళ్లే మార్గం దిశగా చర్యలు చేపట్టాలని కాలనీ వాసులు, విద్యార్థులు కోరుతున్నారు.

## పేదల గురువు" మానయ్య మృతి

– " విద్యార్థుల సంతాపం




జహీరాబాద్, మార్చ్ 05( ప్రజా జ్యోతి న్యూస్ )

ఝరాసంగం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యా యుడిగా పనిచేసిన మానయ్య సార్ (రిటైర్డ్) మంగళవారం మృతి చెందారు. సాంఘిక శాస్త్రంతో పాటు గణితం తెలుగు ఆంగ్ల భాష ఉర్దూ పై అపారమైన పరిజ్ఞానం కలిగి ఉండేవారు. ఇంగ్లీషులో ఎం.ఎ పట్టభద్రులైన మానయ్య, తెలుగు, ఉర్దూ భాష జ్ఞానపీఠ అవార్డు గ్రహీత సి నారాయణ రెడ్డి వద్ద అభ్యసించారు. దిగ్వాల్ జడ్పీ హైస్కూల్లో, ఝరాసంగం జడ్పీ హైస్కూల్లో సేవలు అందిం చారు. పేదల ఉపాధ్యాయులుగా పేరు పొందిన మానయ్య సార్ హాస్టల్లో చదువుతున్న పిల్లల కోసం ప్రత్యేక శ్రద్ధలు చూపించే వారు. ఆయన మార్గదర్శకంలో చదువు కున్న చాలా మంది విద్యార్థులు ఉన్నత హోదాలలో సేవలందిస్తున్నారు. ఆయన అంత్యక్రియలు బుధవారం ఆయన స్వగ్రామమైన మునిపల్లి మండలం పెద్దలోడిలో జరుగుతాయని బంధువులు స్నేహితులు తెలిపారు. ఉపాధ్యాయుడు మృతికి ఝరాసంగం విద్యార్థులు తీవ్ర సంతాపాన్ని తెలిపారు.

## ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి

**సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వ అధికారులు**

**సెక్షన్ 19(1) ప్రకారం అప్పీల్ చేసిన కరువైన సమాచారం**




**నారాయణపేట జిల్లా ప్రతినిధి ప్రజాజ్యోతి మార్చి05:**

నారాయణ పేట జిల్లా మద్దూర్ మండల కేంద్రంలోని మద్దూరు మండల అధ్యక్షుడు వెంకటప్ప ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి నారాయణపేట జిల్లా ఇంచార్జీ ఎల్ల కురుమయ్య పాల్గొని ,మాట్లాడు తూ నారాయణపేట జిల్లాలో వివిధ శాఖల వారిగా సెక్షన్ 6(1) ప్రకారం సమాచారం కోసం దరఖాస్తు చేసిన ఎలాంటి స్పందన లేదు అన్నారు.అలాగే సెక్షన్ 19(1) ప్రకారం దరఖాస్తు చేసిన కూడా అడిగిన దరఖాస్తుకు స్పందన కరువైంది. కావున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలనలో పారదర్శకత అందించాలంటే ఆర్టిఐ కమిషనర్లను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నారాయణపేట అసెంబ్లీ అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శి మురళి, కార్యదర్శి రాము, సోషల్ మీడియా కన్వీనర్ రమేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



**యాలాల్ మే 5 ప్రజా జ్యోతి**

యాలాల మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో 10లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ మాజీ మండల పార్టీ ప్రెసిడెంట్ భీమయ్య ప్రారంభించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను అందిస్తూ దశల వారిగా ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని ఇందులో భాగంగా తిమ్మాయిపల్లి గ్రామంలో సిసి రోడ్లను ప్రారంభించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సారధ్యంలో నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని ముందుకు వెళ్లడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో యాలాల మండలం నియోజకవర్గంలోనే అభివృద్ధి పథంలో ముందు ఉండబోతుందన్నారు. ఈ కార్యక్రమం లో వెంకట్ రెడ్డి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# వీడిన హత్య మిస్టరీ.. క్షణికావేశంలో కొట్టడంతోనే బీహార్ వాసి మృతి

**-నిందితుడి రిమాండ్ వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి వెంకటేశ్వర్లు**



**జడ్చర్ల : మార్చి 5 (ప్రజా జ్యోతి)**

గత నెల 25వ తేదీ నాడు న్యూ బస్టాండ్ సమీపంలోని జడ్చర్ల పట్టణంలో బిఆర్ రెడ్డి ఫంక్షన్ హాల్ మొదటి అంతస్తులో బీహార్ కు చెందిన రషీద్ ఖాన్ హత్య మిస్టరీ వీడింది. మెట్లపై నుండి పక్కకు జరుగు అన్న క్రమంలో మాట మాట విరిగి చనికావేశంలో దాడి చేయడంతోనే రషీద్ ఖాన్ మృతి చెందినట్లు డి.ఎస్.పి వెల్లడించారు బుధవారం జడ్చర్ల పోలీస్ స్టేషన్లో డిఎస్పి వెంకటేశ్వర్లు టౌన్ సిఐ కమలాకర్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి నిందితులను మీడియా ముందు ప్రవేశపెట్టారు ఈ సందర్భంగా డిఎస్పి ఘటన వివరాలు వెల్లడిస్తూ బీహార్ రాష్ట్రానికి చెందిన రషీద్ ఖాన్ గత కొంత కాలంగా జడ్చర్ల పట్టణంలోని కెమికల్ ఫ్యాక్టరీలో కూలిగా పనిచేస్తూ పట్టణంలోని బిఆర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లోని మొదటి అంతస్తులు తోటి కూలీలతో కలిసి అద్దెకు ఉండేవాడని అదే క్రమంలో వెర్పో కంపెనీలో పనిచేస్తున్న హెవీ క్రేన్ నడిపే ఆపరేటర్ హెల్పర్ తో కలిసి కంపెనీలో క్రేన్ రిపేరింగ్ కు వచ్చిన ఉత్తరప్రదేశ్కు చెందిన వినయ్ కూడా బిఆర్ రెడ్డి ఫంక్షన్ హాల్ లోని పై అంతస్తులో రూమ్ లోనే ఉంటున్నాడని ఈ కార్యక్రమంలో 24వ తేదీ రాత్రి 9:30 గంటల సమయంలో వినయ్ పూణే వెళ్లడానికి అని రూమ్ నుండి బయటకు వచ్చి మెట్లపై కూర్చొని కాసేపు ఆన్లైన్లో గేమ్ ఆడుకుంటూ కూర్చున్నాడని ఇదే క్రమంలో మృతుడు రషీద్ ఖాన్ మెట్లు ఎక్కే క్రమంలో వినయ్ తో చిన్నపాటి గొడవ జరిగిందని ఈ గొడవ తోనే చనికావేశంలో వినయ్ రషీద్ ఖాన్ గోడకేసి కొట్టడంతో కింద పడిపోయాడని అంతటితో ఆడుకునే విచక్షణ రైతంగా కొట్టడంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడని రషీద్ ఖాన్ మృతి చెందిన విషయం గమనించిన నిందితుడు వినయ్ రషీద్ ఖాన్ మొబైల్ ని తీసుకొని అక్కడి నుండి పూణేకు పారిపోయాడని తెలిపారు ఈ విషయం కంపెనీ వద్దకు ఎవరెవరు పనికొస్తున్నారన్న విషయాన్ని ఆరా తీయగా నిందితుడి వివరాలు తెల్సా అని ఈ కోణంలో విచారించగా వినయ్ రషీద్ ఖాన్ హత్య చేశాడని నిర్ధారణమైన అని ఈ క్రమంలోని బుధవారం హైదరాబాద్లోని ఎం జి బి ఎస్ బస్టాండ్ లో హనుమాన్ స్థానంగాతిరుగుతుండడంతో వినయం అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించినట్లు డిఎస్పి తెలిపారు ఈ కేసు చేదించిన జడ్చర్ల ఎస్సై మల్లేష్ తో పాటు కానిస్టేబుల్ కేస్ చేదించడానికి సహకరించిన పట్టణ సిఐ కమలాకర్ను డి.ఎస్.పి వెంకటేశ్వర్లు అభినందించారు ఈ ప్రెస్ మీట్ లో డిఎస్పి తో పాటు సిఐ కమలాకర్ ఎస్సైలు మల్లేష్, చంద్రమోహన్, జయప్రసాద్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఏఐ గడిసింగాపూర్ పాఠశాలను బెంగళూరు ఎక్ స్టెప్ ఫౌండేషన్ టీం పర్యవేక్షణ



**పరిగి, మార్చి 05 (ప్రజాజ్యోతి):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నటు వంటి ఏఐ పాఠ్యాంశాలను సాంకేతికత కూడా నటువంటి విద్యను విద్యార్థులకు బోధించడానికి ఏఐ తరగతులను పరిగి మండలం లోని ప్రాథమిక పాఠశాల గడిసింగాపూర్ పాఠశాలను ఎక్ స్టెప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అండ్ టీం బెంగళూరు వారు పర్యవేక్షణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి బెంగళూరు ఎక్ స్టెప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అనంతి అండ్ టీం వారు మాట్లాడుతూ ఎంతో ఉపయోగకరమైన ఏఐ విద్యను అందించడానికి ప్రభుత్వము ఏర్పాటు చేస్తున్నటువంటి విద్య బాగా ఉందని... విద్యార్థులు బాగా నేర్చుకుంటు న్నట్లు గమనించామని చెప్పారు. వికారాబాద్ జిల్లా విద్యాధికారి మతి రేణుక దేవి కూడా పాల్గొని ఏఐ పాఠ్యాంశాలను విద్యార్థులు బాగా నేర్చుకొని మంచి సాంకేతికత కూడా నటువంటి విలువైన పాఠ్యాంశాల ను, అంశాలను నేర్చుకోవాలని సూచించారు. ఏఐ తరగతులను బోధించ డానికి ఉపాధ్యాయులకు కూడా ప్రభుత్వం శిక్షణ ఇస్తుందని తెలిపారు. కార్యక్రమానికి మండల విద్యాధికారి గోపాల్, ఏ ఏం. ఓ రామ్ మస్తాన్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం వెంకట్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ కాలేదు,రైతు బంధు రాలేదు

**- మెదక్ జిల్లా శివ్వంపేట నిరుపేద రైతు ఆవేదన**



**శివ్వంపేట ప్రజాజ్యోతి మార్చ్ 05:**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తనకు ఇప్పటివరకు రైతు రుణమాఫీ కాలేదని,నాలుగు విడతల్లో రైతుబంధు కూడా రాలేదని మెదక్ జిల్లా శివ్వంపేట మండల కేంద్రానికి చెందిన నిరుపేద రైతు జంగం సురేష్, బుధవారం నాడు మాట్లాడుతూ అన్నారు. మండల పరిధిలోని చెంది శివారులోని 319,320,32, సర్వే నెంబర్ల లో గల తన కు,వ్యవసాయ సాగు భూమి ఒక ఎకరా,రెండు గుంటల భూమి ఉందని ఆయన తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు యథావిధిగా వచ్చిందన్నారు, రాష్ట్ర ప్రభుత్వం మారిన తర్వాత ఎన్నికల సమయంలో 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విషయాన్ని రైతు జంగం సురేష్ గుర్తుచేశారు.తాను స్థానికంగా ఉన్న కోఆపరేటివ్ బ్యాంకులో 2020 సంవత్సరంలో 3 8 వేల రూపాయలు, క్రాప్ లోను తీసుకోవడం జరిగిందన్నారు.రైతు రుణమాఫీ కాకపోవడంతో వడ్డీతో సహా ఇప్పటివరకు 53000 అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నాలుగు విడుదలుగా రుణమాఫీ చేసినప్పటికీ తనకు మాత్రం కాలేదన్నారు, నేను ఎన్నిసార్లు వ్యవసాయ శాఖ అధికారులు చుట్టూ తిరిగినానో దాటా, అని వస్తుందని అంటు న్నారని ఆయన తెలిపారు. బ్యాంకు అధికారులు కలిస్తే మేము ఏమీ చేయలేము అని, వచ్చినప్పుడు మీకు చెబుతాము అంటూ చేతులు దులుపు కుంటున్నట్లు సురేష్ అంటున్నారు.తన కు రుణమాఫీ కాకపోవ డానికి కారణం తెలిపాలని, వ్యవసాయ శాఖ అధికారులను కోరుతున్న పట్టించుకోవడంలేదని జంగం సురేష్ ఆవేదన వ్యక్తం చేస్తూ మీడియాకు తెలిపారు.

# బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన మహేష్ గుప్తా

**- పబ్బ మహేష్ గుప్తాకు కృతజ్ఞతలు తెలిపిన బాధిత కుటుంబాలు**

**శివ్వంపేట (ప్రజాజ్యోతి మార్చ్ 05:**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామంలో రెండు బాధిత కుటుంబాలకు శివ్వంపేట మాజీ జడ్పిటిసి సభ్యులు మహేష్ గుప్తా అండగా నిలిచి ధైర్యం కల్పించారు. మండల పరిధిలోని గుండ్లపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి యాదగిరి, అగస్మాత్తుగా మృతి చెందడం జరిగింది.పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మహేష్ గుప్తా బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయంగా 5000 రూపాయలు కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది, అదేవిధంగా అదే గ్రామానికి చెందిన యు, రామ గౌడ్ కూడా మృతి చెందడం జరిగింది, వారికుటుంబ సభ్యులను పరామర్శించి బాధితులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయంగా మహేష్ గుప్తా అందజేశారు. ఈ సందర్భంగా మహేష్ గుప్తాకు బాధిత కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట



రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్, నాయకులు సదానందం ముది రాజ్, గ్రామ కమిటీ అధ్యక్షులుయు,వెంకటేష్ గౌడ్, తాటి కిష్టయ్య, సత్య నారాయణ గౌడ్, పి నర్సింలు యాదవ్, శివరాజ్ ముదిరాజ్, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, లింగంపల్లి శివయ్య, దుబ్బయ్య,డీ.నర్సింలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమస్యలపై సీఈ భాస్కర్ రెడ్డిని కలిసిన పీఏసీ చైర్మన్ గాంధీ

**శేరిలింగంపల్లి, మార్చ్ 05 (ప్రజాజ్యోతి):**

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి సి ఈ భాస్కర్ రెడ్డి ని కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్తో మర్యాద పూర్వకంగా కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్ట వలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించిన పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఏసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలోని రోడ్లు,లింక్ రోడ్ల నిర్మాణం పనులకు నిధులు మంజూరు చేయాలని,నాలల విస్తరణ పనులకు నిధులు మంజూరు అయ్యేలా చూడలని, గంగారాం చెరువు అలుగు నుండి శంకర్ నగర్ వరకు నాల విస్తరణ పనులు చేపట్టాలని, బక్షి కుంట చెరువు అలుగు నుండి భవాని పురం నాల పనులు చేపట్టాలని, కాజా గూడ పెద్ద చెరువు నుండి ఎల్లమ్మ చెరువు వరకు వయా సాయి వైభవ్ కాలనీ నాల విస్తరణ పనులు త్వరితగతిన పూర్తయేలా చర్యలు తీసుకోవాలని, ప్రజా అవసరాల దృష్ట్యా ప్రథమ ప్రధాన్యతగా తీసుకొని నాల విస్తరణ పనులు చేపట్టాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. రాబోయే వర్షాకాలంలోపు పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పిఏసి చైర్మన్ గాంధీ తెలియచేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసే విధంగా ప్రజల మెరుగైన జీవన ప్రమాణాల కోసం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం మరిన్ని రోడ్లు,



లింక్ రోడ్లు ఏర్పాటు చేయాలని, అసంపూర్తిగా మిగిలి పోయిన రోడ్లను, నాలాల విస్తరణ పనులు త్వరగా పూర్తయ్యేలా చూడలని సి ఈ భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది అని పిఏసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ తెలియచేసారు. దీనికి జిహెచ్ఎంసి సి ఈ భాస్కర్ రెడ్డి సాను కూలంగా స్పందించడం జరిగినది అని, వెంటనే నాల విస్తరణ పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలియ చేసారు. అదేవిధంగా సకాలంలో రోడ్లు, అసంపూర్తిగా మిగిలిపోయిన నాల విస్తరణ పనులు పూర్తి అయ్యేలా చూస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడలని, ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టు కొని అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకువస్తామని సి ఈ భాస్కర్ రెడ్డి తెలియచేసారు.

# విద్యార్థులు చదువులో రాణించి తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలి

**అబ్దుల్లాపూర్ మెట్టు మార్చి 05 (ప్రజా జ్యోతి)**



విద్యార్థులు చదువులో వెనుక పడుతున్నారంటే వాళ్ల ఇంటిలో ఏదైనా సమస్య ఉండి ఉండవచ్చునని ,ఇంట్లో ఏమైనా సమస్యలు ఉంటే పిల్లల ముందు ప్రస్తావించకుండా వారు లేనప్పుడు మాట్లాడు కోవాలని ప్రముఖ సినీ నటులు సుమన్ తల్వార్ అన్నారు. బుధవారం హయత్ నగర్ లోని ధనుంజయ ఫంక్షన్ హాల్ లో పుడమి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ యానివల్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుమన్,మరో ముఖ్య అతిథి ఒక సినీనటి లక్ష్మీ వర్మతో కలసి మాట్లాడుతూ సినీ రంగంలోకి తాను అడుగు పెడతానని ఊహించ లేదని ఆ భగవంతుని కృపవలన కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి పాత్ర చేసే అదృష్టం దక్కిందన్నారు. నాటి భారత రాష్ట్రపతి శంకర్ దయాల్ శర్మతో కలిసి కూర్చుని సినిమా చూసే ఆ అద్భుత క్షణాలను తానెప్పుడూ మరచిపోలేను అన్నారు. విద్యార్థులు చదువులో రాణిస్తూనే అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, తల్లిదండ్రుల పట్ల భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా పుడమి గ్రూప్స్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సుమన్ చేతుల మీదుగా మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా రిటైర్డ్ జడ్జి బి మధుసూదన్ డైరెక్టర్ ఆర్ శ్రీనివాస్ యాదవ్ ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ వెంకట్ కొప్పాకు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు భారీ సంఖ్య లో పాల్గొన్నారు. పుడమి విద్యాసంస్థల యాజమాన్యం ఒక మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా సైన్స్ దినోత్సవం

**- సైన్స్ మేళాలో వాటర్ ప్యూరిఫికేషన్ లో ఎంపీపీఎస్ కుపన్ కొట్ మొదటి బహుమతి**

**- ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేసిన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్**



**బషీరాబాద్ మార్చి 05 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం జడ్పిహెచ్ఎస్ గొట్టిగా( ఖుర్దు) పాఠశాలలో బుధవారంరోజు సైన్స్ దినోత్సవ ఘనంగా నిర్వహించారు, ఇందులో భాగంగా పాఠశాల సముదాయంలోఉన్న ప్రాథమిక పాఠశాల సహకారంతో సైన్స్ మేళా నిర్వహించడం జరిగింది ,సైన్స్ మేళాలో ఎంపీపీఎస్ కుపన్ కోట్ పాఠశాల వాటర్ ప్యూరిఫికేషన్ (నీటి శు ద్ధీకరణ)ప్రాజెక్ట్ వర్క్ లో మొదటి బహుమతి వచ్చిన సందర్భంగా బషీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్ పాఠశాల హెచ్ఎం ఎండి మౌలానా, ఉపాధ్యాయులు శ్రీనివాస్లకు అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మార్చ్ 05 :**

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్రంలో పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షల్లో ఉండే ముస్లిం సోదరుల కోసం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఇఫ్తార్ విందులో చెన్నయ్య, నర్సింలు, సిద్ధయా, ఇఫ్తార్ విందులో పాల్గొని సామూహిక అనం తరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహాలు తినిపించి దీక్ష విడిపించారు. సర్వమత సారం ఒక్కటేనని మంచులంతా సోదర భావంతో ఉండాలన్నారు.ఇఫ్తార్ విందు ఇచ్చిన చెన్నయ్య ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, సిద్దయ్య,లని ముస్లిం సోదరులు సాల్వాతో సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముస్లిం, హిందూ సోదరులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# కమ్మెట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**చేవెళ్ల మార్చి 05(ప్రజా జ్యోతి):**



చేవెళ్ల మండలంలోని కమ్మెట గ్రామంలో మలక్ పేట్ యశోద ఆసుపత్రి సహకారంతో ఎం. శశిధర్ గౌడ్ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ వైద్య శిబిరంలో 200 మంది గ్రామ ప్రజలు శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందు లు పంపిణీ చేశారు. సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా వైద్యు లు నవీన్ కుమార్, మౌనిక, లిఖిత, అశోక్, అమర్, సుష్మ తెలిపారు.వ్యాధులను ప్రారంభ దశలో గుర్తించి వైద్యుల సలహా మేరకు చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## రాచకొండ సిపి ఆదేశాలతో ట్రాఫిక్ సిబ్బందికి మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ



అబ్దుల్లాపూర్మెట్ మార్చి 05 (ప్రజాజ్యోతి)

వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని విధి నిర్వహణలో భాగంగా మండుటెండలో రోడ్ల పై నిర్వర్తించే ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎండ నుండి కొంచెం ఉపశమనం కలిగించడానికి విధులకు హాజరైన వెంటనే వారికి రెండు మజ్జిగ ప్యాకెట్లు అందించాలని రాచకొండ సిపి సుధీర్ బాబు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గట్టుమల్లు తెలిపారు. ఈ క్రమంలో బుధవారం వనస్థలి పురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో విధులకు హాజరైన ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ఇన్స్పెక్టర్ గట్టుమల్లు చేతుల మీదుగారెండు మజ్జిగ ప్యాకెట్లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది మాట్లాడుతూ మా బాధలను పెద్ద మనసుతో అర్థం చేసుకొని మజ్జిగ ప్యాకెట్ల పంపిణీకి ఆదేశాలు జారీ చేసిన రాచ కొండ సిపి సుధీర్ బాబుకు వనస్థలిపురం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

## నానో యూరియా, డీ ఏ పీ తో ఎంతో మేలు

– ఇఫ్కో జిల్లా మార్కెటింగ్ మేనేజర్ చంద్రబాబు



రాయపోల్ మార్చి 5 ప్రజా జ్యోతి :

నానో యూరియా,డీ ఏ పీ వినియోగం ద్వారా తక్కువ పెట్టుబడుల తో ఎక్కువ దిగుబడులు వస్తున్నాయని ఇఫ్కో జిల్లా మార్కెటింగ్ మేనేజర్ చంద్రబాబు పేర్కొన్నారు రాయపోల్ మండలంలోని మంతూర్ లో నానో యూరియా, డీ ఏ పీ వినియోగంతో పొద్దు తిరుగుడు పంటను సాగు చేసిన రైతు అయ్యాలం పంట ను రైతులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ భూమిలో యూరియా, డీ ఏ పీ చల్లడం మూలంగా పూర్తి స్థాయిలో చేలుకు అందకపోవడం తో పాటు వృధా అవుతుం దన్నారు.. విచక్షణ రహితంగా వాడటం మూలంగా భూసారం దెబ్బతినడంతో పాటు అనేక అనారోగ్యాలకు కారణం అవుతున్నా యన్నారు డ్రిప్ ద్వారా నేరుగా చేలుకు నీళ్లు, ఎరువులు చేరుతు న్నట్లు, నానో యూరియా, డీ ఏ పీ లను పిచికారి చేయడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు..నానో యూరియా, డీ ఏ పీ వినియోగం ద్వారా ఆకుల ద్వారా నేరుగా చేలుకు అందుతుం దన్నారు. అలాగే వీటి వినియోగం కోసం ఇఫ్కో ద్వారా డ్రోన్ లను అందుబాటులో ఉంచడం జరుగుతుందన్నారు నానో యూరియా, డీఏపీలతో పాటు చీడ, పీడలు నివారణ కోసం రసాయన మందులు కలిపి పిచికారీ చేయవొచ్చున్నారు రైతులు నానో ఉత్పత్తుల వినియోగం పై దృష్టి సారించాలన్నారు విచక్షణ రహితంగా రసాయన ఎరువులు వాడటం మూలంగా భూసారం క్షీణి స్తుందని, సేంద్రియ ఎరువులకు పెద్ద పీట వేయాలని తొగుట ఎఫ్ పీ సి చైర్మన్ జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు.. ఇఫ్కో ఆధ్వర్యంలో నానో యూరియా, డీ ఏపీలతో పాటు సేంద్రియ ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు ఇఫ్కో వారి సహకారంతో ఉచితంగా భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని ఆయన కోరారు కార్యక్రమం లో ఎఫ్ పీ సి సీఇఓ తిరుపతి రైతులు పాల్గొన్నారు..

# రైతు వ్యతిరేక చట్టాలను తిరిగి తెచ్చేందుకు కేంద్రం కుట్ర

– జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి

– రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగం



చేవెళ్ళ మార్చి 05(ప్రజా జ్యోతి):

జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలని, అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మాణం చేయాలని రైతు సంఘం నేతలు డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర రైతు సంఘం కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీసు ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగం, జిల్లా అధ్యక్షుడు మాధవ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ మాట్లాడుతూ రైతుల పోరాటంతో కేంద్రం గతంలో ఉపసంహరి ంచుకున్న రైతు వ్యతిరేక చట్టాలను తిరిగి అమలు చేసేందుకు ప్రయత్ని స్తోందని ఆరోపించారు. జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం అమలైతే దేశవ్యాప్తంగా ఉన్న వ్యవసాయ మార్కెట్లు తొలగిపోతాయని, రైతులు ప్రైవేటు వ్యాపారుల వద్ద అతి తక్కువ ధరలకు పంటలను అమ్ము కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మద్దతు ధరల గ్యారెంటీ, రుణమాఫీ చట్టం అమలు చేయాలని రైతులు సంవత్స రాలుగా పోరాడుతున్న, కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీల ప్రయోజ నాల కోసం మాత్రమే పని చేస్తుందని విమర్శించారు. జాతీయ వ్యవసా య మార్కెట్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం తీసుకురావాలని, రుణమాఫీ చట్టాన్ని అమలు చేయాలని, విద్యుత్తు ప్రైవేటీకరణను నిలిపివేయాలని, కౌలు రైతులకు సంక్షేమ పథకాలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. రైతుల డిమాండ్ల కోసం మార్చి 12న ఇందిరా పార్క్ వద్ద నిర్వహిం చనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నాలో నేతలు రాష్ట్ర నేతలు పశ్యపద్మ, పి. నాగిరెడ్డి, జిల్లా నాయకులు ఎం. శివుడు, నారాయణరెడ్డి, సత్తిరెడ్డి, నరసయ్య,సుభాన్ రెడ్డి, జే. అంజయ్య, పి. సుధీర్ అమృత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు వైజ్ఞానికరంగంలో రాణించాలి ఎంఈఓ పాండురంగారెడ్డి





– సైన్స్ ఫెయిర్ ను ప్రారంభించిన ఎంఈఓ

– నూతన సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలి

– జడ్పీ హైస్కూల్లో ఆకట్టుకున్న సైన్స్ ఫెయిర్

– ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో సైన్స్ ఫెయిర్

– బయో, ఫిజికల్, సోషల్ విభాగాల్లో వైజ్ఞానిక ప్రదర్శనలు

యాచారం, మార్చి 05 (ప్రజాజ్యోతి):

విద్యార్థులు రూపొందించిన సైన్స్ ప్రాజెక్టుల ద్వారా విద్యార్థులు వైజ్ఞానిక రంగంలో రాణించేలా సైన్స్ ఫెయిర్ దోహదపడాలని ఎంఈఓ పాండురంగా రెడ్డి అన్నారు. ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా నందివనపర్తి జెడ్పీ హైస్కూల్లో బుధవారం సైన్స్ ఫెయిర్ ను పాఠశాల హెచ్ఎం ఏవి శాస్త్రితో కలసి ఎంఈఓ ప్రారంభించారు. టీచర్ల సహకారంతో బయో, ఫిజికల్, సోషల్ సైన్స్ మూడు విభాగాల్లో ప్రయోగ కృత్యాలను రూపొందించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంఈఓ, హెచ్ఎం మాట్లాడారు. పాఠశాల దశలోనే విద్యార్థులు పరిశోధనల పై ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. సైన్స్ ఫెయిర్ ఎంతగానో ఆకట్టుకుందని పాఠశాల స్థాయిలో సైన్స్ ఫెయిర్ విద్యార్థుల కు దోహదపడుతుందన్నారు.విద్యార్థులు ఏఐ లాంటి నూతన సాంకేతిక విజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. ఏఐ టెక్నాలజీ, సెల్ఫీ పాయింట్, బిందు సేద్యం, సమీకృత వ్యవసాయం, భూకంపాలను తెలిపే అలారం, చంద్రయాన్, సోలార్ ఎనర్జీ, భూ అంతర్ నిర్మాణం, మానవ హక్కులను తెలిపే చార్టు ప్రదర్శనలో ఉన్నాయి. మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శనలను వీక్షించారు. కార్యక్రమంలో టీచర్లు వెంకట్ రెడ్డి, కిషన్, వెంకటేష్, శ్రీనివాస్ ఇతరు టీచర్లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ గదరాజు చందు ను అభినందించిన మాజీ సీఎం కేసీఆర్

చేర్యాల ప్రజాజ్యోతి :

కడవేరుగు గ్రామానికి చెందిన డాక్టర్ గదరాజు చందును బీఆర్ఎస్ అదినేత, మాజీ సీఎం కేసీఆర్ అభినందించారు. గదరాజు చందు ఇటీవల ఓయూ ప్రొఫెసర్ ఎం.గోనా నాయక్ పర్యవేక్షణలో తెలంగాణ రాష్ట్రంలో దొమ్మర కులస్తుల సంస్కృతి, సాహిత్య పరిశీలన అంశం పై పరిశోదన పూర్తి చేసి ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు. సంబందిత సిద్దాంత తొలి గ్రంధాన్ని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చొరవతో మాజీ సీఎం కేసీఆర్ ను కలిసి చందు అందజేసి పరిశోధన విషయాలను వివరించారు. అనంతరం కేసీఆర్ స్పందిస్తూ తెలంగాణ ఆదిహిందూ జాతికులాల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ తెలంగాణ బిడ్డలపై ఉందని, గ్రామీణ ప్రాంత బిడ్డగా అరుదైన పరిశోధన జరిపిన చందును అభినందించారు. ఆయనవెంట రాళ్లబండి చందు, బొంగురం జితేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# బేగంపేట పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**- భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగాలి.**

**- సిద్ధిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి.**

**రాయపోల్ మార్చి 5 ప్రజా జ్యోతి**

ప్రతి ఒక్కరు విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఎంచుకుని కష్టపడి చదువుతేనే ఉన్నత శిఖరాలకు చేరుతారని, శాస్త్రవేత్తలను, గొప్ప స్థాయిలో ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు విజయ తీరాలకు చేరుకోవాలని సిద్ధిపేట జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. భారతీయ శాస్త్రవేత్త సి.వి.రామన్ జన్మదినాన్ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం ఫిబ్రవరి 28వ తేదీన జాతీయ సైన్సు దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం నిర్వహిస్తుంది. బుధవారం రాయపోల్ మండల బేగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు చేసిన ప్రయోగ నమూనాలను క్షుణ్ణంగా పరిశీలించి అవి పని చేసే తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సైన్స్ అంటేనే వాస్తవికతకు నిదర్శనమన్నారు. సైన్స్ మూలాలు ఎక్కడున్నాయి అంటే పూర్వ కాలం నుండి భారత దేశ ఆచార వ్యవహారాల్లో మనం ప్రతిరోజూ చేసే అన్ని పనులలో సైన్స్ ఇమిడి ఉందని పేర్కొన్నారు. సైన్స్ అంటేనే ప్రయోగాత్మకంగా నిరూపించబడినవని తెలిపారు. ఎల్లప్పుడూ మన జీవితంలో శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలని మూఢనమ్మకాలను విడనాడి వాస్తవాలను మాత్రమే ఆచరించాలని పేర్కొన్నారు.బేగంపేట విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి.పట్టుదల,క్రమ శిక్షణ, అంకితభావంతో చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని అన్నారు. ప్రతి విద్యార్థికి పట్టుదల ఆలోచన క్రమశిక్షణ ఉండాలన్నారు. గొప్ప వ్యక్తులను చూసి ఈర్షపడకుండా వారు ఎలా ఎదిగారో చూసి నేర్చుకోవాలన్నారు. గతంలో పూర్వీకులకు చదువుకునేందుకు సౌకర్యాలు




లేవనీ, ఇప్పుడు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకోనీ చదువుకోవాలని కోరారు. ఉన్నతంగ చదువుకుంటేనే సమాజంలో విలువ గౌరవం ఉంటుందన్నారు. ఇరవై ఏళ్లు కష్టపడితే మరో ఏనాబై ఏళ్లు బాగుపడతారన్నారనీ, సమాజంలో ఉన్నందుకు ఉన్నతమైన చదువు చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని విద్యార్థులను కోరారు. అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్యాలు, అతిథులు మంత్ర ముగ్ధులయ్యారు.ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్, ఫిజికల్ సైన్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు సాదత్ అలీ, మండల విద్యాశాఖ అధికారి సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ సువర్ణ, మాజీ సర్పంచ్ ప్రవీణ్ , సభాధ్యక్షులు నరేందర్, పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గంచెర్వం గ్రామ శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన స్పీకర్

**మోమిన్ పెట్. మార్చి 5.:**

ప్రతి ఒక్కరు భక్తి బావనతొ భగవంతుడిని ధ్యానం ద్వారా ముక్తిని పొందే అవకాశం లభించిందని అంటూ మోమిన్ పేట మండలం దుర్గంచెర్వు గ్రామంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాలలో బాగంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జాతర మహోత్సవాలలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సోత్తం రెడ్డి, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బంటు వెంకటేశం ఆలయ ఉత్సవ కమిటీ నిర్వాహకులు సత్యనారాయణ గౌడ్, దేవాలయ కమిటీ చైర్మన్ రమేష్ పటేల్, మంగలి శంకరయ్య గుట్ట మీది జంగయ్య బంటు శ్రీశైలం లచ్చావుల్ల మరియమ్మ గడ్డ అమృతమ్మ మంతూరి మల్లయ్య లచ్చ వల్ల మోహను వార్డ్ నెంబర్ చిన్న గొల్ల శ్రీనివాస్ తలారి జనార్ధన్ గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు, నాయకులు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ సభ్యులు వెంకటేశం, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కృష్ణ, పల్లె నర్సింలు, జనార్ధన్, మొగులయ్య, పండుగల సాయిలు, మంగలి మాజీ సర్పంచ్



హరి శంకర్ మాజీ సర్పంచ్ వేమారెడ్డి మాజీ సర్పంచ్ కొండకర్ల మల్లయ్య మాజీ ఎంపీటీసీ కుశల్ కుమార్ డప్పుల బృందం భజన బృందాలు సదాశివపేట్ మురంగాపల్లి వెల్చాల్ దుర్గం చెరువు భజన బృందాలు పాల్గొనడం జరిగింది అన్నదాతలు శ్రీమతి శ్రీ మఠం సునీత శివకుమార్ స్వామి మై ఫ్రెండ్ షరీఫ్ గ్రామ ప్రజలంతా పాల్గొనడం జరిగింది .

# 35 మినిట్స్ లేట్ తో ఎగ్జామ్ రాయలేని స్టూడెంట్

**కుత్బుల్లాపూర్,మార్చి 5 (ప్రజాజ్యోతి):**

35 నిమిషాల ఆలస్యం తో ఇంటర్ ఫస్ట్ ఇయర్ స్టూడెంట్ బుధవారం రోజు సంస్కృతం ఎగ్జామ్ రాయలేక పోయాడు.వివరాల్లోకి వెళితే అనికిత్ రెడ్డి అబ్బాయి తపస్య కాలేజ్ కూకట్‌పల్లిలో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడు .ఉండడం చార్మినార్ దగ్గర అన్నాడు. మార్నింగ్ 6 గంటలకు ఇంటినుండి వెళ్లి బస్‌లో వస్తున్నాను. నా యొక్క ఎగ్జామ్ సెంటర్ శ్రీ చైతన్య కాలేజ్ కోడ్ 59325 ప్రగతి నగర్. లోకేషన్ సరిగా చూయించక పోవడం వల్ల వేరే కాలేజ్ వెళ్ళాను.అక్కడినుంచి నడుచుకుంటూ ఈ సెంటర్ కు వచ్చేసరికి లేట్ అయింది అని అన్నాడు. సంబంధిత అధికారి డి. ఇ. ఓ ను అడిగాను. ఎగ్జామ్ రాయడానికి అనుమతించ లేరని చెప్పారు. ఆ టైంలో సెంటర్ దగ్గర ఉన్న పిల్లల పేరెంట్స్ ఏం బాధపడకు అని ధైర్యం చెప్పారు. కాలేజ్ వాళ్ళు కూడా ఈ ఎగ్జామ్ టైం లో అక్కడక్కడ సెంటర్ కోడ్ బ్యానర్స్ పెట్టితే బాగుంటదని అన్నారు.




# స్వపరిపాలన దినోత్సవం



**చిన్నకోదూరు మార్చి 5 ( ప్రజా జ్యోతి):**

మండల పరిధి పెద్దకోదూర్ గ్రామంలోని స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి శ్రీయాదవ రెడ్డి పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు బైతి భాస్కర్, ఉపాధ్యాయులు శివరాణి, శ్రీచరణ, కవిత, సాయిశ్రీ , కవిత, రాధిక మరియు అజంతలు పాల్గొన్నారు. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా నవనీత, డీఈవో గా అభినవ్. ఎంఈఓ గా రోహిత్ మరియు 5వ, తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా భాద్యతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# వివిధ ప్రాజెక్టులకు భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేయాలి

**- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, మార్చ్ 05(ప్రజా జ్యోతి):**

జిల్లా లోని నేషనల్ హైవె వివిధ ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారము కలెక్టర్ చాంబర్‌లో సంబంధిత అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హైవేతో పాటుగా జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కోసం భూములు కోల్పోతున్న రైతుల సమ్మతితో త్వరితగతిన భూ సేకరణ అవార్డు పాస్ చేయాలనీ ఆదేశించారు వివాదములో గల భూములకు సంబంధించి నష్ట పరిహారం ఆయా కోర్టులలో డిపాజిట్ చేసి భూ సేకరణ ప్రాసెస్ పూర్తి చేసి ఆయా ప్రాజెక్టుల పనులు చేపట్ట వలసిందిగా సంబంధిత అధికారులను కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఇంజనీర్లు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# నూతన వధువుకు వస్త్రాలు అందజేసిన ఎమ్మెల్యే



**చేవెళ్ల మార్చి 05(ప్రజా జ్యోతి):**

చెవెళ్ల మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి దంపతుల కుమార్తె విహాహం సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కుటుంబ సమేతంగా నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మర్పల్లి మాలతి కృష్ణారెడ్డి, కాలే శ్రీకాంత్, పాల్గొన్నారు.

## ఎర్రతట్టు జ్వరం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**-వైద్యాధికారి డాక్టర్ శిరీష...**



వెల్దుర్తి (ప్రజా జ్యోతి) మార్చ్ 5

వెల్దుర్తి మండలం కుకునూరు గ్రామంలో మండల వైద్యాధికారి డాక్టర్ శిరీష పర్యటించారు.స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి కేంద్రంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇటీవల ఒక విద్యార్థికి ఎర్రతట్టు పాజిటివ్ రావడంతో స్పందించిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎర్రతట్టు వ్యాధి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేసుకోవాలని సూచించారు. ఎర్రతట్టు వ్యాధిపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ కనకలక్ష్మి, పిహెచ్ఎన్ కృష్ణవేణి, ఏఎన్ఎం సునీతకోర్, సభ్యక తదితరులు పాల్గొన్నారు.

## తునికి నల్ల పోచమ్మ ఆలయ ఆదాయం 11 లక్షల 72,వేలు



కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 5

మండలంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయ జాతర ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలోని మడిగలు (షెటర్స్ )బుధవారం ఆలయ ఈవో రంగారావు ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఈ వేలం పాటలో ఒకటవ షేట్టర్ ను తునికి గ్రామానికి చెందిన చిన్న నర్సా గౌడ్ 3లక్షల 15 వేలకు దాక్కించుకున్నాడు. 2 వ షేటర్. మూడు లక్షల 13 వేలకు గ్రామానికి చెందిన పెద్ద నరస గౌడ్ దక్కించుకున్నాడు. మూడవ షట్టర్ 3 లక్షల 14 వేలకు తునికి గ్రామానికి చెందిన నవీన్ గౌడ్ దక్కించుకున్నాడు. అలాగే నాలుగవ షటర్ ( డబ్బా) రెండు లక్షల 30 వేల రూపాయలకు తునికి గ్రామానికి చెందిన రాణమ్మ దక్కించుకున్నారు. ఈ ఆదాయాన్ని బ్యాంకులో జమ చేయడం జరుగుతుందని ఈవో రంగారావు తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం నాలుగు షెటర్లకు సగానికి సగం ఆదాయం సమకూరింది. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి శ్రీనివాస్ ,జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గోపాల్ రెడ్డి, సాయ గౌడ్ ,గ్రామ పెద్దలు కొండల్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి ,సాయిలు ,మహేందర్ రెడ్డి మధు గౌడ్ ,ప్రవీణ్ గౌడ్, వీరేశం గౌడ్ ,గ్రామ ప్రముఖులు టెండర్ పటాదారులు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్షలు నిర్వహించాలి అదనపు కలెక్టర్ పి.అమరేందర్

**- పూర్తి బాధ్యత సూపరింటెండెంట్లదే జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్**



నాగర్ కర్నూల్, మార్చ్ 05 ప్రజా జ్యోతి

పదవ తరగతి వార్షిక పరీక్షలు మాల్ ప్రాక్టీస్కు తావివ్వకుండా జిల్లాలో అత్యంత జాగ్రత్తగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.అమరేందర్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ భవనంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చీఫ్ సూపరి టెండెంట్లు మరియు విద్యా శాఖ అధికారుల సమావేశానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ తో కలిసి అదనపు కలెక్టర్ పి.అమరేందర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం9: 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12: 30 నిమిషాల వరకు నిర్వహించానున్న పదవ తరగతి పరీక్షలకు అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఏర్పాతో నిర్వహించాలని అన్నారు.పరీక్ష హాలు లోకి సెల్ఫోన్లను, ఎలక్ట్రానిక్ గూడ్స్, గడియారాలు అనుమతించడం జరగదని, బయట వ్యక్తులను కేంద్రంలోకి అనుమతి ంచబోమని అన్నారు. పరీక్షా పత్రాలను పోలీస్ స్టేషన్ నుండి సరఫరా చేయడం జరుగుతుందని పరీక్షా కేంద్రాల్లో సూపరింటెంట్ గదిలో ఏర్పాటు చేసిన సీసీటీవీల ముందు ప్రశ్న పత్రాలను నిర్ణీత సమయంలో ఓపెన్ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో గాలి వెలుతురు పుష్కలంగా వెలువడేలా చూసుకోవాలని అన్నీ ఏర్పాట్లను పక్కాగా నిర్వహించాలన్నారు. అనంతరం విద్యాశాఖాధికారి రమేష్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరిన్ టెండెంట్లు బాధ్యత వహించాలని, ఉదాసీనతకు ఎలాంటి వీలులేదని,ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతు ందన్నారు. జిల్లా వ్యాప్తంగా 60 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటిలో మొత్తం 10,598 మంది విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నట్లు ఆయన తెలిపారు స్ట్రాంగ్ రూమ్ నుంచి పరీక్ష కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తరలించడం వాటినీ పరీక్ష కేంద్రంలో లెక్క ప్రకారం తీసుకోవడం తిరిగి సమాధాన పత్రాలను పోస్ట్ ద్వారా పంపే వరకు చీఫ్ సూపర్ ఇన్టెండెంట్ లు పూర్తి బాధ్యత వహించాలని,సీసీ కెమెరాలు పర్యవేక్షణలో మాత్రమే ప్రశ్నాపత్రాలను తెరవాలని, సంబంధిత కేంద్రాలకు చెందిన ప్రశ్న పత్రాల కోడ్ ను జాగ్రత్తగా చూసు కోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోని లోనికి ఏ ఒక్కరు కూడా సెల్ఫోన్ తీసుకురాకుండా పర్యవేక్షణ బాధ్యత తీసుకోవాలని, పరీక్షలకు ఇంకా 15 రోజుల సమయం మిగిలి ఉందని అప్పటివరకు విద్యార్థులకు సన్నద్ధం చేయాలన్నారు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా కృషి చేయాలని, రాష్ట్రస్థాయిలో జిల్లాను ప్రథమ స్థాయిలో నిలుపేలా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారుల కురుమయ్య, సెక్టోరియల్ అధికారులు షర్ఫోద్దీన్ ద్దీన్, వెంకటయ్య, చీఫ్ సూపర్డెంట్లు, అధికారులు పాల్గొన్నారు.

## మంజూరైన పనులను నిర్మాణం చేపట్టి పూర్తి చేయాలి



కొడంగల్ మార్చ్ 05 ప్రజా జ్యోతి న్యూస్ :

కొడంగల్ నియోజకవర్గంలో మంజూరు అయిన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. బుధవారం కడా కార్యాలయంలో కొడంగల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల పై వికారాబాద్, నారాయణపేట జిల్లాల కలెక్టర్లు ప్రతీక్ జైన్, శిక్షా పట్నాయక్లు సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్లు అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ. జిల్లాలో రోడ్ల నిర్మాణ పనులు, ఎలక్ట్రిసిటీ, త్రాగు నీరు, బగీరథ మిషన్ పైపు లైన్ లు, పంచాయతీ రాజ్ మరియు ఆర్ అండ్ బి శాఖల ద్వారా ఇప్పటికే మంజూరైన వివిధ నిర్మాణ పనులు ప్రారంభించిన వాటిని కాంట్రాక్టర్ లతో పాటు జాయింట్ ఇన్స్పెక్షన్ పూర్తి అయిన పనులను నాలుగు నెలల్లో పూర్తి చేసి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఇ డబ్ల్యు ఐ డి సి ద్వారా మంజూరు అయిన బి సి బాయ్స్, డిగ్రీ కళాశాల, బీసీ గురుకుల పాఠశాలలు, జూనియర్ కళాశాల ల మొదలు పెట్టిన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలనీ అన్నారు. దౌల్తాబాద్ కె జి బి వి, పి ఎచ్ సి, బొమ్మరాస్ పేట మండలాల్లో చేపట్టే పాఠశాల భవనము, అంగన్వాడీ, మహిళా సమాఖ్య బిల్డింగ్, గ్రామ పంచాయతీ బిల్డింగ్ పనులకు టెండర్ లను పూర్తి చేయాలనీ, షాదీఖానా నిర్మాణానికి ప్లాన్ తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఆర్ అండ్ బి ద్వారా చేపట్టే పనులను వెటర్నరీ, వైద్య కళాశాలలకు సంబంధించిన పనులను త్వరలో మొదలు పెట్టాలని అధికారులకు సూచించారు. దుద్యాల, హకీంపేట్ రోడ్డు నిర్మాణ పనులకు సంబంధించి,జరుగుతున్న ప్రతి పనికి సంబంధించిన ఫోటోలను ప్రతిరోజు గ్రూపులో అప్లోడ్ చేయాలన్నారు. పనులు జరుగుతున్న క్రమంలో ఏవైనా సమస్యలు ఎదురైతే మా దృష్టికి తీసుకు రావాలన్నారు. ముఖ్యంగా వేసవి కాలం ఉన్నందున త్రాగునీటీ సమస్య లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అనంతరం కొడంగల్లో నూతనంగా నిర్మాణం జరుగుతున్న ప్రభుత్వ ఆసుపత్రి బిల్డింగ్ మరియు ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సమావేశంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, నారాయణ పేట ఆర్డీఓ రామచందర్, పంచాయతి రాజ్ ఎస్ఈ శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ వసంత్ నాయక్, ఎలక్ట్రిసిటీ ఎస్ ఇ లీలావతి, ఈడబ్ల్యూఐడిసి ఇఇ వై.వి రాం కుమార్, ఇంజినీరింగ్ విభాగం ఇఇ, డిఇలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ....!



కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి5

దేశ భవిష్యత్తు తరగతి గది నాలుగు గోడలలోనే నిర్మితమవుతుందని, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనది, విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారినటువంటి స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా ప్రధానోపా ధ్యాయులు శ్రీనివాస రావు గారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. బుధవారం రోజున సలాబత్పూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా కొనసాగి పాఠశాలను విజయవంతంగా నిర్వహించిన విధానాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులైన విద్యార్థులు మాట్లాడుతూ సమసమాజ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైందని, ఉపాధ్యాయ వృత్తిలో ఉండేటువంటి సవాళ్లను స్వయంగా అనుభూతి చెందామని తెలిపారు. జిల్లా విద్యాధికారిగా కె. మహేష్, మండల విద్యాధికారిగా కె. చరణ్ , ప్రధానోపాధ్యాయులుగా రాకేష్, విద్యార్థినీ విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సమీకృత మండల కార్యాలయాల భవన నిర్మాణం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

కొడంగల్ మార్చి 05 ప్రజా జ్యోతి న్యూస్ :

బుధవారం వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం దుద్యాల గ్రామం శివారు నందు సమీకృత మండల కార్యాలయాల భవన నిర్మాణం పనులను పరిశీలించి మాట్లాడుతూ. భవన నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా చూడాలన్నారు... అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తూ నిర్మాణం జరగాలన్నారు. అనంతరం రైతు వేదికలో స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా ఎస్సి మహిళలకుమూడు నెలల పాటు ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ ను పరిశీలించారు.. శిక్షణ పద్దతుల వివరాలను అడిగి తెలుసుకున్నారు... ఈ సందర్భంగా కుట్టు శిక్షణ పూర్తి అయి న తరువాత బ్యాంకు రుణాలు ఇప్పించాలని మహిళలు కోరగా, బ్యాంకు రుణాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తధనంతరం దుద్యాల నుండి నాచారము వరకు పంచాయతీ



రాజ్ ఆధ్వర్యంలో వేస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. రోడ్డు నిర్మాణం పనులు నాణ్యత కలిగి ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు..

## గురుకుల పాఠశాలలను, వసతి గృహాలను తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ

కొల్చారం (ప్రజాజ్యోతి)

విద్యార్థులకు నాణ్యమైన భోజనంతోపాటు మెరుగైన విద్యను అందించాలని మండల ప్రత్యేక అధికారి, జిల్లా విద్యాధికారి రాధాకృష్ణ అన్నారు.కొల్చారం మండల కేంద్రంలోని బుధవారం నాడు టీజీ. డబ్ల్యూ. ఆర్.ఐ.ఈ.ఎస్ పాఠశాల, కేజీబీవీ పాఠశాల మరియు కుల్చారం బీసీ వసతి గృహం, రంగంపేటలోని ఎస్సీ వసతి గృహాలను తనిఖీ చేశారు.అనంతరం విద్యార్థులను వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించాలని నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని తరగతి గదులు విద్యార్థులకు ఆకర్షించే విధంగా ఉండాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలి. వంటకు నాణ్యమైన సరుకులను కూరగాయలను మాత్రమే వినియోగించా లన్నారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందివ్వాల న్నారు. మరుగుదొడ్లను శుభ్రంగా ఉండాలన్నారు. పాఠశాల, వసతి గృహాల పరిసరాలలో దోమలు వ్యాపించకుండా చెత్తను శుభ్రపరచాలి. అన్ని రకాల రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులు



అనారోగ్యానికి గురైనప్పుడు వైద్య సిబ్బంది సలహా మేరకు కావాల్సిన మందులు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ రావు, సి ఆర్ పి సాయికుమార్, ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

- మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి పత్రం అందజేత

కొడంగల్ మార్చి 05 ప్రజా జ్యోతి న్యూస్ :

పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్‌కి కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి వినతిపత్రం సమర్పించారు. బుధవారం కొడంగల్ కడ కార్యాలయానికి వచ్చిన జిల్లా కలెక్టర్‌ను మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి బిఆర్ ఎస్ పార్టీ నాయకులతో వెళ్లి కలిశారు. జిల్లా కలెక్టర్‌తో నరేందర్ రెడ్డి మాట్లాడు తూ, గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులు చేశారని, అనంతరం ఎన్నికల కోడ్ నెపంతో బిల్లులు ఆగిపోయినట్లు వివరించారు. జరిగిన పనులు కొన్నింటిని అధికారులు ఎంబి రికార్డు చేయడం లేదని, రికార్డు అయినా కూడా చాలా మంది కి బిల్లులు రాలేదని అన్నారు. ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులకు నిధులు



విడుదల చేయకుండా ఆపడం సరికాదని అన్నారు. పెండింగ్ బిల్లుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలనీ, పెండింగ్‌లో ఉన్న బిల్లును వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాని కి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు కోట్ల యాదగిరి,దామోదర్ రెడ్డి. మధుసూధన్ యాదవ్. శేరినారాయణ రెడ్డి. మహిపాల్ రెడ్డి. దేశ్యనాయక్. బాలామణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

మోమిన్ పెట్ మార్చ్ 5 (ప్రజా జ్యోతి)

ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి మోమిన్పేట్ మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పటిష్టమైన పోలీస్ బందబస్తు మధ్య ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి మంగళవారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు మొత్తం విద్యార్థులు 167 మంది ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరు కావాలి కానీ 160 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు ఏడు మంది విద్యార్థులు గైరాజరయ్యారు అని సూపరిండెంట్ నరసింహా తెలిపారు



## పేదింటి కుమార్తెల వివాహం భారం కావొద్దు

- మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్
- వివాహానికి ఆర్థిక సాయం అందజేత



యాచారం, మార్చి 05 (ప్రజాజ్యోతి):

నిరుపేద కుటుంబాలకు తమ కుమార్తెల వివాహం భారం కావొద్దన్నా ఉద్దేశంతోనే తన వంతు ఆర్థిక సహాయం అందజేస్తున్నా మని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మాల్ అనుబంధ గ్రామమైన కిషన్ పల్లిలో నిరుపేద కుటుంబానికి చెందిన జాపాల పార్వతమ్మ కృష్ణయ్య కుమార్తె వివాహానికి వివాహ కానుకగా శ్రీనివాస్ రూ. 10,116లు ఆర్థిక సాయంగా కుటుంబీకులకు అందజేశారు. భవిష్యత్తులో ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా ఉంటానని శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, కొప్పుల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు తిరుపతి రెడ్డిలకి పాలాభిషేకం చేసిన బంజారాలు



కొడంగల్ మార్చి 05 ప్రజా జ్యోతి న్యూస్ :

ఈరోజు కొడంగల్ నియోజకవర్గంలోనీ బంజారా సోదరులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మరియు కొడంగల్ నియోజక వర్గం ఇన్‌ఛార్జ్ తిరుపతిరెడ్డి గారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.మా గిరిజనులకు సంబంధించి కొడంగల్ నియోజకవర్గంలో బంజారా భవనం కొరకు 3 కోట్ల 65 లక్షల రూపాయలను అభివృద్ధికి మంజూరు చేయడం జరిగింది. కాబట్టి మా గిరిజనుల పైన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంత చిత్తశుద్ధితో పని చేయడం జరుగుతున్నది అనేది ఈ జీవో ద్వారా తెలియజేయడం జరిగిందని కొడంగల్ నియోజకవర్గంలో అంబేద్కర్ చౌరస్తాలో గిరిజన సోదరులు భారీ ఎత్తున తరలివచ్చి పాలాభిషేకం చేయడం జరిగిందని రాబోయే రోజుల్లో బంజారా సమాజం రేవంత్ రెడ్డి కి అండగ నిలస్తుంధి అని బంజారా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు శివరామ్ చౌహాన్, ప్రధాన కార్యదర్శి మాజీ కౌన్సిలర్ శంకర నాయక్, బాపల్లి సంతోష్ నాయక్, మాజీ సర్పంచ్ దాక్యా నాయక్, కొడంగల్ మండల ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ తర్య నాయక్, కొడంగల్ పాందు నాయక్, శివ రాథోడ్, రాజు నాయక్ మాజీ సర్పంచ్ గోవింద నాయక్ రూప్లా నాయక్, చందర్ నాయక్ బోలి బాయితండా మాజీ ఉపసర్పంచ్ రాజు నాయక్, నరేష్ నాయక్ ఈర్లపల్లి రవి నాయక్, ఉమ్లి బాయ్ తధితర లంబాడీ సోదర, సోదరీమణులు పాల్గొనడం జరిగింది.

## ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన సిఐ నందీశ్వర్ రెడ్డి



యాచారం, మార్చి 05 (ప్రజాజ్యోతి):

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రానికి విద్యార్థులు తల్లిదండ్రులతో సమయానికి ముందుగానే చేరుకున్నారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థుల సందడి నెలకొంది. ఈ సందర్భంగా మొదటి రోజు పరీక్షా కేంద్రాన్ని సిఐ నందీశ్వర్ రెడ్డి ఆఖస్మికంగా సందర్శించి పరిశీలించారు. అనంతరం ప్రిన్సిపల్ తో మాట్లాడారు. పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు తాగు నీటి వసతితో పాటి ఇతర సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు హాజరవుతున్నారో తెలుసు కున్నారు. పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని పరీక్షల సిబ్బందికి సూచించారు.

## ఏజిఐఎల్ఈ సంస్థ నిర్వహించిన ఇంటర్వ్యూకు అపూర్వ స్పందన



హుస్నాబాద్, మార్చి 05 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ఏర్పాటు చేసిన ఇండిగో విమాన యాన సంస్థలో డ్రైవర్లు, లోడర్ల జాబుల కొరకు ఏజిఐఎల్ఈ సంస్థ నిర్వహించిన ఇంటర్వ్యూ కు అపూర్వ స్పందన లభించింది. ఇండిగో విమాన యాన సంస్థలో డ్రైవర్లు, లోడర్ల జాబుల కొరకు ఏజిఐఎల్ఈ సంస్థ నిర్వహించిన ఇంటర్వ్యూ కు మొత్తం 129 మంది హాజరు కాగా అందులో హెవీ మోటర్ వెహికల్ డ్రైవర్లుగా 60, లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్లుగా 25 మంది, లోడర్లు 43, టెక్నీషియన్ గా ఒక్కరినీ సెలక్ట్ చేయడం జరిగిందని ఆ సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## ఇంటర్ పరీక్షల సందర్భంగా పరిగి ఎస్సై సంతోష్ కుమార్ కీలక సూచనలు..

పరిగి, మార్చి 05 (ప్రజాజ్యోతి):

ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుశాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసిందని పరిగి ఎస్సై సంతోష్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా ఈ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుంచి 500 మీటర్ల వరకూ ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ లో పొందు పరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని, అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు, వంటివి తీసుకు వెళ్లడానికి అనుమతి ఉండదని, పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరిం చాలి అని ఎస్ఐ సంతోష్ కుమార్ పేర్కొన్నారు.

## సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయం మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

- సిద్దిపేటలో మజ్జిగ కేంద్రం ప్రారంభం
- టీహెచ్ఆర్ సభ్యులు ప్రసాద్,కనకారాజులకు ప్రత్యేక అభినందన




సిద్దిపేట ప్రజాజ్యోతి :

సమాజానికి తమ వంతు సేవ చేయాలన్నతలంపు అభినందనీయమని, పది మందికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు నిర్వహించడం సంతోషించ దగ్గ విషయమని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో బుధవారం మజ్జిగ వితరణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పదిహేను సంవత్సరాల నుంచి కృషి చేస్తోన్న టీహెచ్ఆర్ సేవా సభ్యులు జువ్వన్న ప్రసాద్, కనకారాజులను అభినందించారు. అనంతరం హరీశ్ రావు మాట్లాడారు. ఎండాకాలంలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని అన్నారు. ఇలాంటి సేవలను మిగిలిన వారూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మున్సిపాల్ చైర్మన్ రాజనర్సు, పట్టణ అధ్యక్షులు సంపత్ రెడ్డి, మచ్చ వేణుగోపాల్ రెడ్డి, జువ్వన శంకర్, ఇస్తారి, గడ్డం రవి, అంబేద్కర్ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్ సివి రామన్ హైస్కూల్ లో స్పోర్ట్స్ డే కార్యక్రమం



హుస్నాబాద్, మార్చి 05 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పట్టణంలోని సర్ సివి రామన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు స్పోర్ట్స్, సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులలో శారీరక ఎదుగుదలకు ఆటలు, మానసిక ఆనందానికి సాంస్కృతిక కార్యక్రమాలు తోడ్పడతాయన్నారు. విద్యార్థులు ఇలాంటి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నప్పుడే విజయ తీరాలు చేరుకుంటారని అన్నారు. హుస్నాబాద్ పట్టణ మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య మాట్లాడుతూ సివి రామన్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చాలా అదృష్టవంతులని గొప్ప శాస్త్రవేత్త నోబెల్ గ్రహీత అయిన సివి రామన్ పేరు మీద నడుస్తున్న ఈ పాఠశాల మిగతా పాఠశాలలతో పోల్చినప్పుడు అన్ని రంగాలలో విద్యార్థులు ముందుంటారని అన్నారు. విద్యా, వైజ్ఞానిక, స్పోర్ట్స్ సాంస్కృతిక ఇలాంటి అనేక కార్యక్రమాల్లో విద్యార్థులు ప్రతిభను కనబరచడం గొప్ప విషయమని అన్నారు. ఈ విద్యార్థులు ఉన్నత స్థానానికి చేరడానికి ఉపాధ్యాయుల కృషి ఎంతో గొప్పదని అన్నారు. అన్ని దానాలలో కెల్లా విద్యాదానం గొప్పదని అలాంటి ఉపాధ్యాయులు మీ పాఠశాలలో మీకు విద్యను అందించడం అదృష్టం అని అన్నారు. అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ఉపన్యాసకులు వెంకయ్య మాట్లాడుతూ సృజనాత్మకంగా ఆలోచించినప్పుడే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుంటారని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత నారాయణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శారీరకంగా ఎదగాలంటే చక్కటి క్రమశిక్షణ అలవడాలంటే, శారీరక దృఢత్వం పొందాలంటే ఆటల్లో తప్పనిసరిగా పాల్గొనాలని, విద్యార్థి తన ప్రతిభను ప్రదర్శించాలని అన్నారు. విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచిస్తూ దానిని ఆచరణాత్మకంగా మొదలు పెట్టినప్పుడే ఉన్నత శిఖరాలను చేరుతారన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, తెలంగాణ గిరిజన సంస్కృతిక గుస్సాడి నృత్యం ప్రదర్శించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేరళ హై స్కూల్‌లో సైన్స్ ఫెయిర్ నిర్వహణ





హుస్నాబాద్, మార్చి 05 (ప్రజా జ్యోతి):

హుస్నాబాద్ పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించగా ముఖ్యఅతిథిగా సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి పాల్గొని మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను వెలికి తీయడం సైన్స్ ఫెయిర్ వల్ల సాధ్యపడుతుందని అన్నారు. 150కి పైగా ఎగ్జిబిట్ లో నీటిని ఏ విధంగా పొదుపు చేయాలి, ఫిల్టర్ చేయాలి, సోలార్ సిస్టం, ఆక్వా ఫోనిక్స్, ప్రీ ప్రైమరీ పిల్లలు కూడా సైన్స్ ఎగ్జిబిట్లతో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. చదువు కేవలం ఉద్యోగం కోసం మాత్రమే కాదని ఉపాధి, జ్ఞానం భారతదేశ అభివృద్ధికి ఉపయోగపడాలని అన్నారు. అనంతరం మండల విద్యాధికారి బండారి మనీలా మాట్లాడుతూ ఈ సైన్స్ ఎగ్జిబిట్ చేయడం అనేది ఒక రోజుతో పూర్తయింది కాదని 10, 15 రోజుల నుండి ఎంతో కష్టపడి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, మేనేజ్మెంట్ సహకారంతో పిల్లలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలిగకితియడం ఈ సైన్స్ ఫెయిర్ తోనే సాధ్యపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ కౌన్సిలర్ పున్న లావణ్య సదానందం, పాఠశాల చైర్మన్ బుర్ర రాజేందర్, కరస్పాండెంట్ అల్లె శైలెందర్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.